ANDHRAJYOTHY
ఆంధ్రజ్యోతి

5 మహబూబాబాద్
సోమవారం 6 జనవరి 2025

పులిపిరి ఆకు పసరుతో మటుమాయం

వరంగల్ జిల్లా : అందమైన శరీరంపై పులిపిర్లు వచ్చి ఎంతగానో చింతిస్తున్నారా? అయితే ఇప్పుడు ఆ దిగులు అవసరం లేదు అంటున్నాడు మన సేవా రత్న, విశిష్ట పురస్కారం అవార్డ్స్ అందుకున్న వడియార మల్లిఖార్జునుడు.



వైద్యానికి దారి తీసిన విధానం

గతంలో ఈ మల్లికార్జునరావు ఒక వైద్యుని దగ్గర సహాయకుడు. అతనికి పులిపిర్లు అధికంగా వుండేవి. సదరు వైద్యులను సంప్రదించినా ఫలితం లేదు కదా అవి ఇంకా వృద్ధిచెందేవి. శీరా శ్రీశైలం అడవులనందు ఎవరో వైద్యుడు ఈ పులిపిర్లకు వైద్యం అందిస్తున్నారు అని తెలిసింది. త్వరితగతిన అక్కడికి వెళ్లగా పులిపిర్లు మటుమాయం. ఆ క్షణం నుండి ఈ మల్లికార్జునుడు శ్రీశైలంలోని ఆ పులిపిర్ల వైద్యుని వెంటపడి తను కుదరదు అన్న వినకుండా అన్నిరకాలుగా ఈ వైద్యాన్ని అవపాసన పట్టించాడు. తన గురువుగారు తనువు చాలించాక ఇప్పుడు తన శిష్యుడైన ఈ మల్లి అదే వైద్యాన్ని కొనసాగిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా తన వైద్య సేవలు అందిస్తున్నాడు.

06, 07, 08 తేదీల్లో వరంగల్ జిల్లా, హన్మకొండలోని నక్కలగుట్ట, హోటల్ హరిత కాకతీయ, హన్మకొండ నందు వైద్యం. ఒక్క చిన్న పులిపిరికి కేవలం రూ.100/- మాత్రమే, పెద్దపులిపిరికి (సైజును బట్టి చార్జి చేయబడును). **ఈ పులిపిరి వైద్యం షుగర్ వ్యాధి ఉన్నవారు కూడా చేయించుకోవచ్చును.** ఉదయం 9.00 గం. నుండి సాయంత్రం 6 గం. వరకు ఈ వైద్యసేవలు అందించబడును. అపాయింట్‌మెంట్స్ కొరకు ఫోన్ నం.: **9849628485** ను సంప్రదించగలరు. ఒక వేళ ఈ క్యాంపుకు రాలేక పోయినవారు **హైదరాబాద్‌లోని బాలాపూర్‌లో** గల మా క్లినిక్ లో వచ్చి వైద్యం చేయించుకోగలరు ఫోన్ నం. **9440251969** మరిన్ని వివరాలకు youtube: pulipiri mallikarjun లో చూడండి

మల్లి చేతిలో దివ్యమైన మూలికలు

సాధారణంగా 7 రకాలుగా కనిపించే ఈ పులిపిర్లు మనిషి శరీరంపై ఎక్కడైనా రావచ్చు. "హ్యూమన్ పాపిలోమా వైరస్" కారణం ద్వారా మరియు వంశపారంపర్యంగా కూడా ఈ పులిపిర్లు రావచ్చు. అయితే ఏ రకమైన పులిపిరినైనా సరే తను సేకరించిన పొడిని తడిపిన దూదితో పులిపిరిపై అర్థి మరుక్షణం కట్‌చేస్తాడు. అనంతరం అదే పొడిని మరలా తీసిన ప్రదేశంలో అద్దుతాడు. అంతే వైద్యం అయిపోయింది. తన 27 సం॥ల అనుభవంతో సామాన్యుల నుండి ప్రముఖులు కొన్ని వేల మంది ఈ వైద్య సేవలు పొందారు. ఈ వైద్యం మనకు అందుబాటులో వుండటం మనం గర్వించదగ్గ విషయం.

ఏజెన్సీలో స్థలం ఎలా?

జాగ లేని 'ఇందిరమ్మ' లబ్ధిదారుల అయోమయం

- రెండో విడత భూమి కేటాయిస్తామంటున్న పాలకులు
- డబుల్ బెడ్‌రూమ్ వచ్చిన వారికి అనుమానమే..
- గతంలో ఇందిరమ్మ ఇళ్లు పొందిన వారికి సైతం..
- ముమ్మరంగా సాగుతున్న లబ్ధిదారుల సర్వే
- అర్హులకు కేటాయిస్తామంటున్న అధికారులు

6


గాంధీనగర్‌లో అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్‌రూం ఇళ్లు

ముగ్గు మెరిసే.. అవని మురిసే..

అట్టహాసంగా 'ఆంధ్రజ్యోతి - ఏబీఎన్' ముత్యాల ముగ్గుల పోటీ

- సప్తవర్ణశోభితమైన మానుకోట సెవెన్స్‌హిల్స్ కాలనీ
- ఉత్సాహంగా పాల్గొన్న మహిళలు, యువతులు
- అతిథిగా హాజరైన ఎమ్మెల్యే మురళీనాయక్


మానుకోటలోని సెవెన్‌హిల్స్‌లో ముగ్గులు వేస్తున్న మహిళలు




ప్రథమ బహుమతి గెలుచుకున్న నిలిగొండ అపర్ణకు రూ.6 వేల నగదు, మెమొంటోను అందజేస్తున్న మునిసిపల్ చైర్మన్ పాల్వాయి రాంమోహన్‌రెడ్డి, సెవెన్‌హిల్స్ కాలనీ అధ్యక్షుడు కోట సంజీవరెడ్డి-నిర్మల దంపతులు

మహబూబాబాద్, జనవరి 5 (ఆంధ్రజ్యోతి) : అవని మెరిసింది.. రంగవల్లులతో సప్తవర్ణాల శోభితమైంది.. చుక్కల ముగ్గులతో ధరణి మురిసింది. సంక్రాంతి సందర్భంగా 'ఆంధ్రజ్యోతి-ఏబీఎన్' సంతూర్ ముత్యాలముగ్గుల పోటీలు గార్డెనింగ్ పార్ట్‌నర్ క్రాఫ్ట్ వారి పర్‌ఫెక్ట్, ఫ్యాషన్ పార్ట్‌నర్ డిగ్‌సెల్ వారి సెల్సియా (ట్రెండీ మహిళల ఇన్నర్‌వేర్) సౌజన్యంతో ఆదివారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని సెవెన్‌హిల్స్ కాలనీలో నిర్వహించిన ముగ్గుల పోటీలు ముందే సంక్రాంతి పండుగను తీసుకవచ్చాయి. జిల్లా నలుమూలల నుంచి మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి, ముగ్గులు వేసి రంగులు అద్దడంతో ఆ ప్రాంతమంతా సందడిని సంతరించుకుంది. ముఖ్యఅతిథిగా హాజరైన మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్ ముగ్గుల పోటీలను ప్రారంభించి, మాట్లాడారు. సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుతూ వాటిని భావితరాలకు అందించడం కోసం ఆంధ్రజ్యోతి, ఏబీఎన్ చేస్తున్న కృషి అభినందనీయమని ఆయన కొనియాడారు. 15 సంవత్సరాలుగా మహబూబాబాద్‌లో ఆంధ్రజ్యోతి, ఏబీఎన్ ముగ్గుల పోటీలను నిర్వహిస్తూ పెద్దపీట వేస్తుందన్నారు. జిల్లా కేంద్రంతోపాటు వివిధ ప్రాంతాల నుంచి 75 మంది మహిళలు పాల్గొని ఉత్సాహంగా రంగవల్లులను వేశారు. దీంతో సెవెన్‌హిల్స్ ప్రాంగణమంతా పండుగ వాతావరణంలా కళకళలాడింది. ఈ పోటీలను పురస్కరించుకొని సెవెన్‌హిల్స్ కాలనీ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో పండుగ వాతావరణాన్ని తలిపించేలా ప్రత్యేక షామీయానాలతో అలంకరించారు. అనంతరం ఎమ్మెల్యే మురళీనాయక్‌ను ఆంధ్రజ్యోతి, ఏబీఎన్ ప్రతినిధి బృందం, సెవెన్‌హిల్స్ అభివృద్ధి కమిటీ సభ్యులు శాలువాలతో సత్కరించి మెమోంటో అందించారు.

ముగ్గుల పోటీల విజేతలు వీరే..

గూడూరు మండలం మట్టేవాడ గ్రామానికి చెందిన నిలిగొండ అపర్ణ ప్రథమ విజేతగా నిలిచి రూ.6వేలు గెలుచుకున్నారు. ఆమెకు కాలనీ అధ్యక్షులు కోట సంజీవరెడ్డి-నిర్మల దంపతులు నగదుతో పాటు జ్ఞాపిక అందించారు. ద్వితీయ బహుమతిని మహబూబాబాద్ ధర్మన్న కాలనీకి చెందిన అస్రామ్ సింధూజ గెలుచుకోగా ఆమెకు రూ.4వేల నగదుతో పాటు మెమొంటోను కాలనీ ప్రధాన కార్యదర్శి బండారు వెంకటరమణ-శ్రీలత దంపతులు అందించారు. తృతీయ బహుమతి సెవెన్‌హిల్స్ కాలనీకి బ్రహ్మణపల్లి సువర్ణ గెలుచుకోగా ఆమెకు రూ.3 వేల నగదు, మెమొంటోను కాలనీ కోశాధికారి ఉప్పల శ్రీనివాస్-పద్మ దంపతులు అందించారు. ఆ తర్వాత మరో ఐదుగురికి సుధాబోటిక్ నిర్వాహకులు కొదుమూరి శ్రీనివాస్-సుధా దంపతులు ప్రోత్సాహక బహుమతులుగా చీరలను అందించారు. అలాగే ఈ పోటీల్లో పాల్గొన్న ప్రతీ మహిళకు నాళ్ల రామయ్య, యాకంతమ్మ జ్ఞాపకార్థంగా వారి కుమారులు నాళ్ల వీరన్న, మల్లికార్జున్, ఓం ప్రకాష్ చీరలు, డ్రెస్‌మెటీరియల్ అందించారు. విజేతలకు బహుమతులను మునిసిపల్ చైర్మన్ పాల్వాయి రాంమోహన్‌రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల్లో దాగివున్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు ఇలాంటి పోటీలు ఎంతగానో దోహద పడుతాయని చెప్పారు. ఈ పోటీలకు న్యాయనిర్ణేతలుగా ప్రభుత్వ మహిళా ఉపాధ్యాయులు నూకల గీత, నాయిని ఉమ, గుగ్గిళ్ల భవానీలు వ్యవహరించారు.



ఆలరించిన నృత్యాలు..

'ఆంధ్రజ్యోతి, ఏబీఎన్' ముత్యాల ముగ్గుల పోటీల ముగింపు కార్యక్రమంలో కాలనీ మహిళలు చేసిన నృత్యాలు అలరించాయి. వారంతా సంస్కృతి, సంప్రదాయ, పండుగ పాటలకు నృత్యాలు చేశారు. దీంతో సెవెన్‌హిల్స్ కాలనీ అంతా పండుగ వాతావరణ నెలకొంది. ఆంధ్రజ్యోతి జిల్లా స్టాఫర్ నవాబ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆంధ్రజ్యోతి సర్కులేషన్ జిల్లా ఇన్‌చార్జి గోపాల్, నూకల శ్రీను, ఆంధ్రజ్యోతి, ఏబీఎన్ ప్రతినిధులు కట్ల రాజు, ఆమెడ శ్రీధర్, వెల్పుల రాజమల్లుయాదవ్, భర్తపురపు వెంకన్న, హనుమాండ్ల రామకృష్ణారెడ్డి, తేజావత్ రవి, గుర్రపు యాకాంబ్రం, సంద్రగిరి కుమార్, బూర్ల ఉపేందర్‌గౌడ్, నాగులపాటి ఉమాకర్, వనప్రేమికుడు దైద వెంకన్న, కాలనీ అభివృద్ధి కమిటీ సభ్యులు బ్రహ్మణపల్లి శ్రీనివాస్, వేముల రవి, ప్రసాద్, వెంపటి విజయరాజ్, కొండ్లె సీతారాములు, కేశ నాగేశ్వర్‌రావు, కోట నిర్మలారెడ్డి, తోట శిరీష పాల్గొన్నారు.


ప్రథమ విజేతగా నిలిచిన నిలిగొండ అపర్ణ, ఆమె వేసిన ముగ్గు



ద్వితీయ బహుమతి గెలుచుకున్న ముగ్గు, విజేతగా నిలిచిన అస్రామ్ సింధూజ



తృతీయ విజేతగా నిలిచిన బ్రహ్మణపల్లి సువర్ణ, ఆమె వేసిన ముగ్గు


ముగ్గులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్

ఎస్ఎస్ఏ ఉద్యోగుల సమ్మె

శిబిరం వద్ద బుట్టలు అల్లుతూ నిరసన


మానుకోట తహసీల్దార్ కార్యాలయం ఎదుట సమ్మె శిబిరంలో బుట్టలు అల్లుతూ నిరసన తెలుపుతున్న ఎస్ఎస్ఏ మహిళా ఉద్యోగులు

మహబూబాబాద్ ఎడ్యుకేషన్, జనవరి 5 (ఆంధ్రజ్యోతి) : జిల్లా కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట సమగ్రశిక్ష అభియాన్ (ఎస్ఎస్ఏ) ఉద్యోగులు చేస్తున్న సమ్మె ఆదివారం నాటికి 27వ రోజుకు చేరుకుంది. ఈ సమ్మె శిబిరం వద్ద మహిళా ఉద్యోగులు క్రాఫ్టు ఉద్యోగులు బుట్టలు అల్లుతూ నిరసన తెలిపారు. ఈ సమ్మెకు ప్రభుత్వ మెడికల్ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ రవీందర్ సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 18 సంవత్సరాలుగా విద్యారంగ బలోపేతంలో కీలక పాత్ర పోషిస్తున్నారని, వారి సేవలను ప్రభుత్వం గుర్తించి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. దేశ అత్యున్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పు ప్రకారం.. సమాన పనికి సమాన వేతనం అమలుచేయాలని కోరారు. ఇప్పటికైనా రాష్ట్రప్రభుత్వం ఎస్ఎస్ఏ ఉద్యోగులతో చర్చలు జరిపి సమస్యలను పరిష్కరించి సమ్మె విరమింపచేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమ్మెలో ఉద్యోగులు వీరన్న, భాస్కర్‌రావు,ప్రభావతి, రాజశ్రీ, నవీన్, ఉదయ్, గణేష్, అనిల్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షం

- జనవరి 26 నుంచి రైతుభరోసా
- వ్యవసాయ కూలీలకు రూ.12వేలు
- 56 వేల ఉద్యోగాలను భర్తీ చేశాం..
- రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క


పార్టీ కార్యకర్తల సభలో మాట్లాడుతున్న డిప్యూటీ భట్టి విక్రమార్క

గీసుగొండ, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): రైతుల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషిచేస్తోందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, విద్యుత్‌శాఖ మంత్రి భట్టి విక్రమార్క అన్నారు. వరంగల్ 15వ డివిజన్ మొగిలిచర్ల శివారులో రూ.8.4కోట్లతో నిర్మించే మూడు విద్యుత్ సబ్‌స్టేషన్‌లకు ఆయన ఆదివారం శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సభలో భట్టి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రూ.22వేల కోట్లతో రైతులకు ఏకకాలంలో రూ.2లక్షలలోపు రుణమాఫీ చేసి దేశంలోనే చరిత్ర సృష్టించిందన్నారు. సాంకేతిక కారణాలతో ఇంకా రుణమాఫీ కాని రైతులకు కూడా మాఫీ చేస్తామన్నారు. మిగులు బడ్జెట్‌తో తెలంగాణను అప్పచెప్పితే 10 ఏళ్లు పాలించిన బీఆర్ఎస్ ప్రభుత్వం.. లక్షలోపు రైతు రుణాలను మాఫీ చేయలేకపోయిందన్నారు. రూ.7లక్షల కోట్ల అప్పులు, రూ.46వేల కోట్ల బకాయిలతో బీఆర్ఎస్ తెలంగాణను అప్పుల ఊబిలోకి తీసుకుపోయిందని ఆరోపించారు. ప్రతీనెల అప్పుల వడ్డీలకే రూ.6,500 కోట్లు చెల్లించాల్సి వస్తోందని ఆయన చెప్పారు. అయినప్పటికీ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేస్తుందని స్పష్టం చేశారు. అన్నివర్గాల ప్రజలను ఆదుకోవాలన్నదే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. జనవరి 26 నుంచి రైతులకు రైతుభరోసా ద్వారా యేటా రూ.12 వేలు, భూమిలేని వ్యవసాయ కూలీలకు యేటా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ద్వారా రూ.12 వేలు ఇవ్వనున్నట్లు డిప్యూటీ సీఎం భట్టి స్పష్టం చేశారు. నిరుద్యోగులకు ఇప్పటికే 56వేల ఉద్యోగాలను కల్పించామన్నారు. రూ.5వేల కోట్లతో అంతర్జాతీయ స్థాయిలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్లను ప్రతీ నియోజకవర్గానికి ఒకటి చొప్పున ఏర్పాటు చేయబోతున్నామన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల ద్వారా పాఠశాలలో అన్ని వసతులను ఏర్పాటు చేసినట్లు ఆయన చెప్పారు. వరికి రూ.500 బోనస్, 200 యూనిట్‌లలోపు ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రాజీవ్ ఆరోగ్యశ్రీ రూ.10 లక్షలకు పెంపు, రూ.500లకే గ్యాస్ వంటివి అమలు చేస్తున్నామన్నారు. ప్రతిపక్షాలు మాత్రం బట్టకాల్చి మీదవేసే ప్రయత్నాలు చేస్తున్నాయన్నారు. ప్రతిపక్షాల తప్పుడు ఆరోపణలను తిప్పికొట్టాలని కార్యకర్తలకు, నాయకులకు ఆయన పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో వరంగల్ ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్‌రెడ్డి, కేఆర్ నాగరాజు, గండ్ర సత్యనారాయణ, మురళీనాయక్, రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, ప్రభుత్వ విప్ రామచంద్రు, మేయర్ గుండు సుధారాణి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, సీఎండీ వరుణ్‌రెడ్డి, సీపీ అంబర్‌కిషోర్ ఝా, కలెక్టర్ సత్యశారద, మున్సిపల్ కమిషనర్ అశ్విని తానాజీ వాకాడే, మాజీ ఎమ్మెల్సీ పుల్లా పద్మావతి, దొమ్మాటి సాంబయ్య, తహసీల్దార్ రియాజుద్దిన్ తదితరులు పాల్గొన్నారు.

కార్మికులు సంఘటితంగా ఉద్యమించాలి

- హక్కులను కాలరాస్తున్న ప్రభుత్వాలు
- ఏఐసీటీయూ రాష్ట్ర అధ్యక్షుడు తుడుం అనిల్
- కేసముద్రంలో రాష్ట్ర జనరల్ బాడీ సమావేశం



సమావేశంలో మాట్లాడుతున్న తుడుం అనిల్

కేసముద్రం, జనవరి 5 (ఆంధ్రజ్యోతి) : కార్మికులు సంఘటితంగా ప్రజాఉద్యమాలు నిర్మించి, తమ హక్కులను కాపాడుకోవాలని ఏఐసీటీయూ రాష్ట్ర అధ్యక్షుడు తుడుం అనిల్ పిలుపునిచ్చారు. కేసముద్రం అభ్యుదయ రైతు భవనంలో ఆదివారం సంఘం రాష్ట్ర జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. తొలుత స్థానిక అంబేద్కర్ సెంటర్ నుంచి రాష్ట్రంలోని వివిధ జిల్లా నుంచి వచ్చిన సంఘం నాయకులు ర్యాలీ నిర్వహించగా, జాతీయ గౌరవ అధ్యక్షుడు నర్ర ప్రతాప్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నోఏళ్లుగా పోరాడి సాధించుకున్న 44 కార్మికుల చట్టాలను రద్దుచేసి, నాలుగు కోడ్‌లుగా కేంద్రం మార్చిందని తెలిపారు. నూతన కోడ్‌లతో కార్మికుల ఉద్యోగ భద్రత, 8 గంటల పనిదినాలు కనుమరుగై శ్రమదోపిడీకి గురయ్యే ప్రమాదం ఉందని తెలిపారు. సంఘటిత రంగ కార్మికుల సంఖ్య 3.5 శాతానికి తగ్గిందని, కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ అసంఘటిత రంగ కార్మికుల జీవన పరిస్థితి దుర్భరంగా మారిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంసీపీఐ (యూ) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి, కుంభం సుకన్య, సంఘం జిల్లా అధ్యక్షుడు కంచ వెంకన్న, జి.శివాని, సుంచా జగదీష్, ఎంఎస్.రావు, కర్ర దానయ్య, సదానందం, పెద్దారపు రమేష్, గొనె కుమారస్వామి, హంసారెడ్డి, మైదంశెట్టి రమేష్, వసుకుల మట్టయ్య, వివిధ జిల్లాల నుంచి వచ్చిన కార్మిక ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



ములుగులో సీఎం, సీతక్క చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ శ్రేణులు

కాంగ్రెస్ ఆధ్వర్యంలో సంబురాలు

సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి సీతక్క చిత్రపటాలకు క్షీరాభిషేకం

ములుగు కలెక్టరేట్, జనవరి 5 (ఆంధ్రజ్యోతి) : ములుగు గ్రామ పంచాయతీని మునిసిపాలిటీగా ప్రకటించిన నేపథ్యంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు ములుగులో ఆదివారం సంబురాలు జరుపుకున్నారు. ఈసందర్భంగా పట్టణంలోని గాంధీపార్కు సెంటర్‌లో 163వ జాతీయ రహదారిపై బాణసంచా కాల్చి సీఎం రేవంత్‌రెడ్డి, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్క చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. అనంతరం రవిచందర్ మాట్లాడుతూ కెబినెట్ సమావేశంలో ములుగు గ్రామ పంచాయతీని మునిసిపాలిటీగా ఆమోదం తెలుపుతూ నిర్ణయం తీసుకోవడం హర్షణీయమన్నారు. దీంతో ఎన్నోఏళ్లుగా ఉన్న ములుగు ప్రజల కల సాకారమైందని అన్నారు. ములుగును మునిసిపాలిటీ చేయడం పట్ల కాంగ్రెస్ పార్టీ తరఫున ప్రభుత్వానికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపుతున్నట్లు ఆయన పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు వంగ రవి యాదవ్, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు గొల్లపల్లి రాజేందర్ గౌడ్, పార్టీ మండల అధ్యక్షుడు ఎమ్డీ.చాంద్‌పాషా, ములుగు పట్టణ అధ్యక్షుడు చింతనిప్పుల భిక్షపతి, నాయకులు గండె శ్రీను, మారం సుమన్‌రెడ్డి, చిక్కుల రాములు, జక్కుల రేవంత్, నల్లెల భరత్ కుమార్, అహ్మద్‌పాషా, బోడ రఘు తదితరులు పాల్గొన్నారు.

రైలు నుంచి జారి పడి ఒకరికి తీవ్రగాయాలు

డోర్నకల్, జనవరి 05(ఆంధ్రజ్యోతి): రైలు నుంచి ప్రమాదవశాత్తు జారి పడి ఒకరికి తీవ్రగాయాలైన ఘటన డోర్నకల్ రైల్వే స్టేషన్‌లో ఆదివారం రాత్రి జరిగింది. రైల్వే పోలీసులు కథనం ప్రకారం.. మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని బాలాఘడ్ జిల్లా జైట్‌పూరికి చెందిన భరత్ తన భార్య మారవితో కలిసి వరంగల్ నుంచి డోర్నకల్‌కు సింగరేణి రైలులో బయలుదేరారు. డోర్నకల్ రైల్వేస్టేషన్‌కు చేరుకుంటున్న రైలు నుంచి జారి ప్లాట్‌ఫారం, రైలు మధ్య ఉన్న గ్యాప్‌లో పడిపోయాడు. విషయం తెలుసుకున్న రైల్వే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని క్షతగాత్రుణ్ణి 108 వాహనం జిల్లా ప్రధాన హాస్పిటల్‌కు తరలించారు. భరత్ దంపతులు, మరికొందరు మధ్యప్రదేశ్ నుంచి డోర్నకల్‌కు ఎండు మిర్చి తెంపేందుకు వస్తున్న క్రమంలో ఈ ప్రమాదం జరిగినట్లు తోటి కూలీలు తెలిపారు.

రైతన్నలను దగా చేసిన కాంగ్రెస్

బీఆర్ఎస్ ములుగు నియోజకవర్గ ఇన్‌చార్జి నాగజ్యోతి

ములుగు కలెక్టరేట్, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): సాధ్యం కాని హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతుభరోసాపై కహానీలు చెప్పి రాష్ట్రంలోని రైతన్నలను దగా చేసిందని బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి, జడ్పీ మాజీ చైర్‌పర్సన్ బడే నాగజ్యోతి విమర్శించారు. ఈమేరకు ఆదివారం ఆమె ఓ ప్రకటన విడుదల చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేస్తామని హామీ ఇచ్చి మాట తప్పిందని ఆరోపించారు. రైతులకు ఏడాదికి రూ.15 వేలు ఇస్తామని మేనిఫెస్టోలో చేర్చి, ఇప్పుడు రూ.12 వేలకే పరిమితం చేయడం రైతులను వంచించడమేనని దుయ్యబట్టారు. రైతులు, కౌలు రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా రేవంత్‌రెడ్డి సర్కార్ తీవ్రంగా మోసం చేస్తోందని విమర్శించారు. రైతు భరోసాకు కోత పెట్టి ప్రతి రైతన్నకూ గుండెకోత మిగిల్చడం అన్యాయమని పేర్కొన్నారు. రైతుభరోసాపై మాట తప్పిన రేవంత్‌రెడ్డి ప్రభుత్వం రైతులకు క్షమాపణ చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు. అధికారంలోకి రావడం కోసం కాంగ్రెస్ ఇచ్చిన హామీల అమలు కోసం ప్రజల పక్షాన బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఉద్యమిస్తామని ఆమె హెచ్చరించారు.

ములుగు లయన్స్ క్లబ్‌కు అవార్డులు



అవార్డు అందుకుంటున్న ములుగు లయన్స్ క్లబ్ సభ్యులు

ములుగు కలెక్టరేట్, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): హనుమకొండలో ఆదివారం జరిగిన లయన్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 320 ఎఫ్, రీజన్ వన్ పెద్దిస్ రీజన్ మీట్‌లో ములుగు లయన్స్‌క్లబ్‌కు పలు అవార్డులు వరించాయి. ములుగు లయన్స్ క్లబ్ చేపట్టిన సేవా కార్యక్రమాలకు ఫస్ట్ బెస్ట్ స్కార్ఫు బుక్, సెకండ్ బెస్ట్ ఫొటో ఎగ్జిబిషన్, సెకండ్ బెస్ట్ నీడ్ బేసిక్ ఆక్టివిటీస్, అంగర్ రిలీఫ్ అవార్డులతో పాటు సెకండ్ బెస్ట్ సెక్రటరీగా చుంచు రమేష్ ప్రముఖుల చేతుల మీదుగా ఆదివారం అవార్డు అందుకున్నారు. ఈసందర్భంగా హైదరాబాద్‌కు చెందిన డాక్టర్ ఏవీ గురువారెడ్డి మాట్లాడుతూ రూరల్ ఏజెన్సీ ప్రాంతాల్లో ములుగు లయన్స్ క్లబ్ సేవా కార్యక్రమాలు అవసరార్థులకు అందించడంలో ముందుందని అన్నారు.

రీజన్ చైర్ పర్సన్ పెద్ది రేవతి మాట్లాడుతూ ములుగు లయన్స్ క్లబ్ చేపడుతున్న అవగాహన సదస్సులు, అంగర్ రిలీఫ్, కంటి పరీక్షలు, డయాబెటిక్ పరీక్షలు, చలి దుప్పట్ల పంపిణీ, విద్యార్థులకు నోట్‌బుక్కులు, ఆల్‌ఇన్‌వన్ బుక్కులు, బ్యాగులు పంపిణీ చేయడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో టీ20 ఎఫ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ కుందూరు వెంకటరెడ్డి, మల్టిపుల్ కౌన్సిల్ సెక్రటరీ ఎన్ వెంకటేశ్వరరావు, ములుగు లయన్స్ క్లబ్ అధ్యక్షుడు మెరుగు రమేష్, సెక్రటరీ చుంచు రమేష్, కోశాధికారి ఎస్.రవీందర్‌రెడ్డి, సభ్యులు కొండి సాంబశివ, ఎస్ కమలాకర్‌రావు, పూజారి రఘు, డి.శ్రీనివాస్, ఆడెపు రాజు తదితరులు పాల్గొన్నారు.

ఏజెన్సీలో స్థలం ఎలా ?

జాగ లేని ఇందిరమ్మ లబ్ధిదారుల అయోమయం

- రెండో విడత భూమి కేటాయిస్తామంటున్న పాలకులు
- డబుల్ బెడ్‌రూమ్ వచ్చిన వారికి అనుమానమే..
- ముమ్మరంగా సాగుతున్న లబ్ధిదారుల సర్వే
- అర్హులకు కేటాయిస్తామంటున్న అధికారులు



గాంధీనగర్‌లో సర్వే చేస్తున్న పంచాయతీ కార్యదర్శి (ఫైల్)



గాంధీనగర్‌లో అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్‌రూం ఇండ్లు

కొత్తగూడ, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకంపై ఏజెన్సీలో అమలు ఎలా? అనే సందేహాలు ప్రజల్లో నెలకొని ఉన్నాయి. స్థలాలు ఉన్న అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్లు వచ్చే అవకాశాలున్నా.. స్థలం లేని వారికి ఇందిరమ్మ ఇళ్లు ఎలా వస్తాయని అంటున్నారు.

అయోమయంలో డబుల్ బెడ్‌రూమ్ లబ్ధిదారులు

బీఆర్ఎస్ ప్రభుత్వంలో డబుల్ బెడ్‌రూమ్ పొందిన లబ్ధిదారులు ప్రస్తుతం అయోమయానికి గురవుతున్నారు. గతంలో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పథకంలో కొత్తగూడ మండలానికి 37 ఇళ్లు కేటాయించారు. గంగారం మండలంలోని పూనుగొండ్లలో అగ్నిప్రమాదం జరగడంతో ఏడు ఇళ్లు దగ్ధమయిన బాధితులకు ఏడు ఇళ్లు కేటాయించారు. ఆదివాసీలు, బేడ బుడగ జంగాల, గంగిరెద్దుల కులస్థులకు, మరికొంత మంది నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు కేటాయించారు. ఇళ్లు నిర్మించాలంటే ప్రభుత్వ స్థలం ఉండాలి. కానీ కొత్తగూడ మండలం అటవీశాఖ పరిధిలో ఉండడం.. ప్రభుత్వ స్థలం లేకపోవడంతో భూములను కొనుక్కునేందుకు అప్పులు తీసుకువచ్చి మరీ ఒక్కో లబ్ధిదారుడు 2గుంటల చొప్పున 2016లో స్థలం కొనుగోలు చేశారు. కొనుగోలు చేసిన భూమిని అధికారులకు చూపించారు. 2018 ఆగస్టు 3న నాటి మంత్రి చందూలాల్ ప్రారంభించారు. కానీ ఏడేళ్లుగా డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు పూర్తి కాకపోవడం, అప్పు తెచ్చిన డబ్బులకు వడ్డీ పెరుగుతుండటంతో లబ్ధిదారులు ఆర్థిక భారంతో కుంగిపోతున్నారు. ఆవే పూరి గుడిసెలు, పరదాలు కట్టుకుని జీవిస్తున్నారు. ఇళ్ల నిర్మాణం కోసం అధికారుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. ఇళ్లు పూర్తికాకపోగా డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు పొందిన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్లు రావనే ప్రచారంతో గందరగోళానికి గురవుతున్నారు.

ఎందుకంటే.. ఏజెన్సీ ప్రాంతంలోని భూములు పూర్తిగా అటవీశాఖ పరిధిలోనివి. దీంతో స్థలాలు లేని వారికి ప్రభుత్వం ఎక్కడి నుంచి స్థలం ఇస్తుందనే ప్రశ్న ఉత్పన్నమవుతోంది. అటవీశాఖ పరిధిలోని భూమిని కొనుగోలు చేసి ఇస్తే తప్ప జాగ లబ్ధిదారులకు దక్కదు. అయితే ఆ దిశగా సర్కారు ప్రయత్నం చేస్తుందా..? అని ఏజెన్సీ వాసులు సందేహ పడుతున్నారు.

విచారణ చేపట్టాలి

డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణానికి కాంట్రాక్టర్లు ఎవరూ ముందుకు రాకపోవడంతో ఐటీడీఏ ఇంజనీరింగ్ శాఖ అధికారులే నిర్మిస్తున్నారని, ఏడేళ్లుగా అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణంపై విచారణ జరపాలని లబ్ధిదారులు కోరుతున్నారు. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణాలకు వచ్చిన నిధులు, ఇసుక, సామగ్రి పక్కదారి పట్టినట్టు వారు ఆరోపిస్తున్నారు. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణానికి వచ్చిన నిధులు ఎన్ని? కేటాయించిన ఇసుక, సామగ్రిపై కాంగ్రెస్ ప్రభుత్వం విచారణ చేయాలని లబ్ధిదారులు అంటున్నారు. అసంపూర్తిగా ఉన్న డబుల్ ఇళ్లను పూర్తి చేయాలని కోరుతున్నారు.

ఇళ్లు లేని వారికి..

కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలో భాగంగా ఇందిరమ్మ ఇళ్ల హామీని నేరవేర్చేలా అడుగులు వేస్తోంది. అర్హులైన అందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇంటి స్థలం ఉన్నవారికి మొదటి విడతలో ఇళ్లు ఇచ్చేలా.. ఇంటి స్థలం లేని వారికి రెండోవిడతలో ఇంటి స్థలంతో పాటు ఇళ్లు ఇచ్చేలా మార్గదర్శకాలు రూపొందించింది. అయితే ఇప్పటికే ఇళ్లు పొందిన వారు మళ్లీ దరఖాస్తు చేసుకోగా.. వీరికి మంజూరు కావడం అనుమానంగా ఉంది. అలాగే బీఆర్ఎస్ ప్రభుత్వంలో కొత్తగూడ, గంగారం మండలాల్లో డబుల్ బెడ్‌రూమ్ కేటాయించబడిన లబ్ధిదారులు అయోమయానికి గురవుతున్నారు.

ముమ్మరంగా ఇందిరమ్మ ఇళ్ల సర్వే

ప్రజాపాలనలో ప్రజలు పెట్టుకున్న దరఖాస్తుల ఆధారంగా అర్హులైన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను గుర్తించేందుకు అధికారులు సర్వే చేపడుతున్నారు. ఇంటింటికీ తిరుగుతూ సర్వే చేపట్టి ఆన్‌లైన్‌లో పొందుపరుస్తున్నారు. జిల్లా స్థాయి నుంచి మండల స్థాయి అధికారులు, గ్రామాల ప్రత్యేకాధికారులు ఇందిరమ్మ ఇళ్ల సర్వేను పరిశీలిస్తున్నారు. సర్వే చేస్తున్న పంచాయతీ కార్యదర్శులకు సూచనలు చేస్తున్నారు. ఇందిరమ్మ ఇళ్లపై చేపట్టిన సర్వే దాదాపు పూర్తి దశకు వచ్చింది. ఇంటి స్థలం ఉన్న వారికి మొదటి విడతలో ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చేందుకు చర్యలు చేపడుతున్నారు.

ఏజెన్సీలో ఇంటి స్థలం సాధ్యమేనా ?

ఇంటి స్థలం లేని వారికి ఇంటి స్థలం ఇచ్చి ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో హామీ ఇచ్చింది. అయితే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చేందుకు చర్యలు చేపట్టింది. గ్రామాల్లో సర్వే సైతం చేపట్టారు.

ఇంటి స్థలంలేని వారికి రెండో విడతలో ఇంటి స్థలాన్ని ఇస్తామని పాలకులు చెబుతున్నారు. అయితే మైదాన ప్రాంతాల్లో ప్రభుత్వ స్థలం ఉంటుంది కాబట్టి ఇంటి స్థలం ఇవ్వటం సులభతరం. కానీ ఏజెన్సీ ప్రాంతంలో అటవీశాఖ పరిధిలోనే ఎక్కువ భూభాగం ఉంటుంది.

ఏజెన్సీలో ఇంటి స్థలం ఇవ్వడం సాధ్యమవుతుందా? అని లబ్ధిదారులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఏజెన్సీలో ఇంటి స్థలం ఇప్పించి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తే చాలామందికి ఇంటి కల సాకారం అవుతుంది. ఈ దిశగా ప్రభుత్వం చర్యలు చేపడితే ఎన్నికల హామీతో పాటు ప్రజల కలలను కూడా ప్రభుత్వం తీర్చినట్టు అవుతుందని అంటున్నారు.

అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు

అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు వస్తాయి. ఇంటి స్థలం ఉన్నవారికి మొదటి విడతలో ఇందిరమ్మ మంజూరవుతాయి, ఇంటి స్థలం లేని వారికి రెండో విడత లక్ష ఇందిరమ్మ ఇళ్లు వస్తాయి. ప్రజాపాలన దరఖాస్తుల ఆధారంగా ఇంటింటి సర్వే చేస్తున్నాం. సర్వే చివరి దశకు వచ్చింది. డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్లు రావు. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు పూర్తి చేసేలా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవచ్చు.

ఎంపీడీవో రవీంద్ర ప్రసాద్

ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలి



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న టీఎస్‌యూటీఎఫ్ నాయకులు

తొర్రూరు, జనవరి 5 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం కృషిచేయాలని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు మురళీకృష్ణ అన్నారు. ఆదివారం తొర్రూరులోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆ సంఘం నూతన సంవత్సర డైరీ, క్యాలెండర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. ఆ ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులతో పాటు ప్రాథమిక పాఠశాల్లో పూర్వ ప్రాథమిక తరగతులు ప్రారంభించి 5, 8, తరగతుల్లో డిటెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీపీఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని, పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించి, సమ్మె చేస్తున్న ఎస్ఎస్ఏ ఉద్యోగులను, కేజీబీవీ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలన్నారు. ప్రభుత్వం సమస్యల పరిష్కారానికి కృషి చేయకపోతే ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగమల్లయ్య, రమేష్, యాకేందర్, శంకర్, పల్లవి, స్రవంతి, విజయ, రంజిత్, యాకూబ్ తదితరులు ఉన్నారు.

మానసికోల్లాసానికి క్రీడలు దోహదం



వెలకట్టె గ్రామంలో క్రీడాకారులతో సీఐ, ఎస్సై

తొర్రూరు రూరల్, జనవరి 5 (ఆంధ్రజ్యోతి) : క్రీడలు మానసికోల్లాసానికి దోహదపడతాయని తొర్రూరు సీఐ జగదీష్ అన్నారు. ఆదివారం మండలంలోని వెలికట్టె గ్రామంలో పోలీసు టీం, వెలికట్టె టీం ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలతో మానసికోల్లాసం, పోటీ తత్వం, స్నేహభావం పెరుగుతాయన్నారు. గ్రామాల్లోని యువకులు సమాజ నిర్మాణంలో ప్రధాన భూమిక పోషించాలన్నారు. క్రీడాకారులు తమకు ఆసక్తి ఉన్న క్రీడల్లో నైపుణ్యం పెంచుకొని రాణించాలని కోరారు. విద్యార్థులు పాఠశాల స్థాయి క్రీడల్లో రాణిస్తే, ఉన్నత చదువుల్లో, క్రీడల్లో మంచి పునాది వేసినట్లు అవుతుందన్నారు. క్రీడల్లో రాణించిన విద్యార్థులకు విద్య, ఉద్యోగాల్లో మెండుగా అవకాశాలు లభించి, బంగారు భవిష్యత్తు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు ఉపేందర్, క్రాంతికిరణ్, పిల్లల రాజు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణను అమలు చేయాలి

ఎంఎస్పీ ములుగు జిల్లా అధ్యక్షుడు మడిపల్లి శ్యాంబాబు

వెంకటాపురం, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): ఎస్సీ వర్గీకరణను అమలు చేయాలని ఎంఎస్పీ ములుగు జిల్లా అధ్యక్షుడు మడిపల్లి శ్యాంబాబు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలో ముఖ్య కార్యకర్తల సమావేశం జరగగా ఆయన పాల్గొని మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 8న వెంకటాపురం మండల కేంద్రంలో మాదిగ కళాకారుల బస్సుయాత్ర ప్రారంభమవుతుందన్నారు. ఈ కార్యక్రమానికి మాదిగలు పెద్ద సంఖ్యలో తరలి రావాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో నాయకులు గజ్జల ప్రసాద్, వావిలాల స్వామి, మోహన్‌రావు, తిప్పనపల్లి రాంబాబు, సాంబశివరావు, మల్లేష్, మల్లికార్జున్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

మహా ప్రదర్శనను జయప్రదం చేయాలి

ఏటూరునాగారం (ఆంధ్రజ్యోతి): ఈనెల 7న హైదరాబాద్‌లో జరిగే హలో మాదిగ చలో హైదరాబాద్ మహా ప్రదర్శన కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని ఎంఎస్పీ జిల్లా అధ్యక్షుడు మడిపల్లి శ్యాంబాబు మాదిగ కోరారు. మండల కేంద్రంలోని ప్రజా పరిషత్ కార్యాలయంలో జరిగిన ఏటూరునాగారం, మంగపేట, కన్నాయిగూడెం మండలాల ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ, అనుబంధ సంఘాల అత్యవసర సమావేశంలో ఆయన మాట్లాడారు.

మండల అధ్యక్షుడు ఎంపల్లి జాషువా, ఎమ్మార్పీఎస్ ములుగు జిల్లా అధికార ప్రతినిధి గజ్జల ప్రసాద్ మాదిగ, ఎమ్మార్పీఎస్ ఉమ్మడి వరంగల్ జిల్లా సీనియర్ నాయకులు, వాజేడు, వెంకటాపురం మండలాల ఇన్‌చార్జ్ వావిలాల స్వామి, జిల్లా ఉపాధ్యక్షుడు వావిలాల సాంబశివరావు, ఏటూరునాగారం, మంగపేట, కన్నాయిగూడెం మండలాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



వెంకటాపురంలో మాట్లాడుతున్న శ్యాంబాబు



రవీందర్‌రావును సన్మానిస్తున్న పెన్షనర్లు

పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలి

తొర్రూరు, జనవరి 5 (ఆంధ్రజ్యోతి) : పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు పి.రాజయ్య అన్నారు. ఆదివారం తొర్రూరులోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పెన్షనర్స్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెన్షనర్స్ అందరి కృషితోనే ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసుకుని కష్టసుఖాలను పంచుకుంటున్నామని తెలిపారు. ప్రభుత్వం పెన్షనర్‌లకు కార్పొరేట్ వైద్యం అందించాలని, పెండింగ్ డీఏలు విడుదల చేస్తూ, స్పెషల్ టీచర్లకు ఇంక్రిమెంట్లు, బస్సుల్లో రాయితీ సౌకర్యం, వెల్‌నెస్ సెంటర్‌లను బలోపేతం చేసి పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలని కోరారు. ముఖ్య అతిథిగా హాజరైన వందేమాతరం రవీందర్ రావు మాట్లాడుతూ సమాజం పట్ల సేవా దృక్పథంతో ఉచిత నాణ్యమైన విద్యను పేద బడుగు, బలహీన వర్గాల పిల్లలకు అందిస్తూ వారి అభివృద్ధికి కృషిచేయాలని, వారికి ఉచిత సేవలు అందించాలని ఆకాంక్షించారు. అనంతరం సంఘం నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించారు. రవీందర్ రావును శాలువా మెమెంటోతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శులు కె.వెంకటాచారి, కె.వీరయ్య, నాగేశ్వర్, బీకోజి, నారాయణ, మనోహర్ రాజు, లలిత, నిర్మల, ప్రేమ్‌సింగ్, ఉప్పలయ్య తదితరులు ఉన్నారు.


హైందవ ధర్మం విశ్వానికి ఆదర్శం

బ్రాహ్మణ సేవా సమాఖ్య రాష్ట్ర ఉపాధ్యక్షుడు లక్ష్మీనర్సింహారావు



సమావేశంలో మాట్లాడుతున్న లక్ష్మీనర్సింహారావు

తొర్రూరు, జనవరి 5 (ఆంధ్రజ్యోతి) : హైందవ ధర్మమే భారతీయ ధర్మమని, విశ్వమానవులందరికీ ఆదర్శమైన హైందవ సంస్కృతి విశ్వమాన సేవకు స్ఫూర్తిదాయకమని రాష్ట్ర బ్రాహ్మణ సేవా సమాఖ్య రాష్ట్ర ఉపాధ్యక్షుడు తమ్మెర లక్ష్మీనర్సింహారావు అన్నారు. ఆదివారం తొర్రూరులో జరిగిన సమాఖ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. సమాజంలో జరిగే రుగ్మతలను నిరోధించడం హైందవ ధర్మాన్ని ప్రశంసింపజేయడం బ్రాహ్మణుల బాధ్యత అన్నారు. సమాజసేవలో బ్రాహ్మణ సంఘం బాధ్యత వహిస్తుందన్నారు. అనంతరం జిల్లా బ్రాహ్మణ సేవా సంఘాన్ని ఎంపికచేశారు. అధ్యక్షుడిగా రంగవజ్జుల సుధాకర్ శాస్త్రి, ప్రధాన కార్యదర్శిగా దుర్గరాజు నర్సింహారావు, కోశాధికారిగా శ్యాంసుందర్ శర్మ తోపాటు మరికొందరిని కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మణికుమార్, ప్రవీణ్, రాజశేఖర్, సంపత్ తదితరులు ఉన్నారు.



WANTED

★ Wanted Teacher & Telecallers. All Subjects to Teach Upto 7th Class Part Time/ Full Time Bheemaram, Near KUC, Hnk. Contact : 9849157056

AJW-226007

WANTED TELECALLERS

★ Urgnet Requirement for ICIC, HDFC, AXIS, INDUSIND BANK'S. DSA Personal Loans Experience and fresher female Tele-Callers Salary+Incentives Job Location Hanamkonda. Contact : +91 9398286149

AJW-7835

WANTED

★ యూట్యూబ్ చానల్ నందు పని చేయుటకు 20 మంది (Female's) కావలెను. సుబేదారి, హన్మకొండ. సం॥ప్ర॥ 8897361521

AJW-226008

WANTED

★ మా భారతీయ చైల్డ్ డే-కేర్, ప్లే-స్కూల్ (నర్సరీ-2వ క్లాస్ మాత్రమే) అడ్మిషన్లు ప్రారంభమైనవి. లేడీ ఇంఛార్జ్ / క్లర్క్ / ఆయాలు / వాచ్‌మెన్ కావలెను. భారతీయ స్కూల్, కాశిబుగ్గ, వరంగల్. సం॥ప్ర॥ 8801066232.

AJW-226409

సెక్యూరిటీ గార్డ్స్ & సూపర్ వైజర్స్ కావలెను

★ హన్మకొండ, వరంగల్ లోకల్ లో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్, సూపర్‌వైజర్స్, అర్జెంటుగా కావలెను. జీతం :12,000/-, 14,000/- 12గం॥, 8గం॥ కలవు. సం॥ప్ర॥ 9000463426.

AJW-226351

PLOT FOR SALE

★ రాఘవపూర్ (V) స్టేషన్‌ఘన్‌పూర్ (M) సర్వే.నెం.53 & 54 మేయిన్ రోడ్ వరంగల్ వైపు 299 చ॥గ॥ ప్లాటు అమ్మబడును. సం॥ప్ర॥ 8106523236

AJW-226353

PLOT FOR SALE

★ బీబీనగర్, ఘట్‌కేసర్, షాద్‌నగర్ ఏరియాలో ప్లాట్స్ అమ్మబడును, కొనబడును. సెల్: 9505032103

AJH-002993

ఓపెన్ ప్లాట్లు అమ్మబడును

★ జనగామ జిల్లాలో హైదరాబాద్-వరంగల్ హైవే పై క్రీస్తు జ్యోతి ఇంజనీరింగ్ కాలేజి ఎదురుగా శ్రీ సత్యసాయి A/C కన్వెన్షన్ హాలుకు ఆనుకొని ఉన్న వెంచర్‌లో క్లియర్ టైటిల్ గల విల్లా ప్లాట్లు అమ్మబడును. సం॥ప్ర॥ 8500823123.

AJW-226359

LEASE / RENT

★ 2000 Sq godown, 1000 Sqft Chit Funds, Boutiques, Offiices, Shutter for Shops, Medical Shop etc. Near NIT, Kazipet. Contact : 9133461141

AJW-226356

అమ్మకానికి కలదు

★ Restaurant/హోటల్ అమ్మకానికి కలదు కిట్స్ కాలేజి ప్రక్కన, ఎర్రగట్టు గుట్ట, సంప్రదించవలసిన ఫోన్ నెం : 9281474365

AJW-5758

ఉచిత కంప్యూటర్ శిక్షణ

★ UICT మహబూబాబాద్ & Wgl ఉమ్మడి జిల్లాలలో Hardware & Software నూతన సం॥ ఆఫర్ కోర్సులు ఉచిత శిక్షణ రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికే. సం॥ప్ర॥ 9966343485

AJW-5759

ప్రకటనల కొరకు సంప్రదించండి

హన్మకొండ
9985400013
8978510273
వరంగల్
9985406150
9985408173
జనగామ
9866431354
మహబూబాబాద్
9985418040
తొర్రూర్
9985418040
నర్సంపేట
9985418040
భూపాలపల్లి
9985401232
పరకాల
9985401232

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన/క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడీవీటీ




హనుమకొండలో ముగ్గుల పోటీని ప్రారంభించిన కలెక్టర్ సత్యశారద, తిలకిస్తున్న మేయర్ సుధారాణి, ఎమ్మెల్యే నాయిని సతీమణి నీలిమా, న్యాయ నిర్ణేతలు




ముగ్గులను పరిశీలిస్తున్న ఎంపీ కడియం కావ్య, పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, చిత్రంలో 'ఆంధ్రజ్యోతి' బ్రాంచ్ మేనేజర్ రఘుపతిరావు, ఎడిషన్ ఇన్‌చార్జ్ రాజేష్, బ్యూరో చీఫ్ రాజనారాయణ, ఏసీఎం షరీఫ్, ఆంధ్రజ్యోతి ఉద్యోగులు






ముగ్గులు వేస్తున్న వృద్ధురాలు, చిన్నారులు

మురిసెను.. ముత్యాల ముగ్గులు..

ఉత్సాహంగా 'ఆంధ్రజ్యోతి - ఏబీఎన్' ముగ్గుల పోటీలు

ప్రతీ ఏటా లాగే సంక్రాంతి సందర్భంగా.. 'ఆంధ్రజ్యోతి-ఏబీఎన్' సంతూర్ ముత్యాల ముగ్గుల పోటీలు గార్డెనింగ్ పార్టనర్ క్రాఫ్ట్ వారి పర్‌ఫెక్ట్, ఫ్యాషన్ పార్టనర్ డిగ్‌సెల్ వారి సెల్సియా (ట్రెండీ మహిళల ఇన్నర్‌వేర్) సౌజన్యంతో నిర్వహించిన ముగ్గులపోటీలు వైభవంగా జరిగాయి. ఉమ్మడిజిల్లాలోని ఆరు కేంద్రాల్లో నిర్వహించిన ఈ పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్న మహిళలు తీర్చిదిద్దిన రంగవల్లులతో అవని మురిసింది. ఆదివారం హనుమకొండ, జనగామ, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు జిల్లా కేంద్రాల్లో జరగ్గా.. శనివారం వరంగల్ జిల్లా నర్సంపేటలో పోటీలు అట్టహాసంగా ముగిశాయి.



భూపాలపల్లిలో హాజరైన మహిళలు



మహబూబాబాద్‌లో మహిళలు వేసిన ముగ్గులు



శనివారం నర్సంపేటలో పోటీలకు హాజరైన మహిళలు



కేడీసీ మైదానంలో ముగ్గుల పోటీ సందర్భంగా పాటలు పాడుతున్న సాంస్కృతిక సారథి కళాకారుల బృందం





జనగామలో ముగ్గులను పరిశీలిస్తున్న కలెక్టర్ రిజ్వాన్‌బాషా దంపతులు



భూపాలపల్లిలో ముగ్గులను పరిశీలిస్తున్న అతిథులు



మహబూబాబాద్‌లో పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మురళీనాయక్



ములుగులో ముగ్గులను తిలకిస్తున్న అతిథులు

ధార్మిక భవన్ పేరు మార్పు

రాత్రికి రాత్రే మారిన బోర్డు » వివాదం సృష్టించే యత్నం

హనుమకొండ, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): వరంగల్ పాత సెంట్రల్ జైలుకు ఎదురుగా కొత్తగా నిర్మించిన ధార్మిక భవన్ పేరు ఆగమేఘాల మీద మారింది. ధార్మిక భవన్ పేరును అలానే ఉంచి.. పైన సమ్మక్క, సారలమ్మ పేరును తగిలించారు. కింద దేవాదాయ ధర్మాదాయ శాఖ, వరంగల్, తెలంగాణ.. అని రాశారు. ఇంత హఠాత్తుగా ధార్మిక భవన్ పేరును మార్చడం వెనుక అనేక అనుమానాలు తలెత్తుతున్నాయి. పేరు మార్పునకు ప్రభుత్వం నుంచి ఎలాంటి ఉత్తర్వులు వెలువడినట్టు సమాచారం లేదు. ఈ మార్పు వెనుక ఒక ఉన్నతాధికారి హస్తం ఉన్నట్టు ప్రచారం జరుగుతోంది. కాగా, ధార్మిక భవన్‌పై కొంత కాలంగా వివాదం నడుస్తోంది. భద్రకాళి ఆలయం చుట్టూరా మాడవీదుల నిర్మాణం జరుగుతున్న క్రమంలో ఈ ఆలయం ఆవరణలోని వేదపాఠశాల భవనం కూల్చివేతకు గురవుతోంది. దీనితో ఇందులో చదువుకుంటున్న వేద విద్యార్థులకు నెలవు లేకుండా పోయింది. దీనితో ఈ వేదపాఠశాలను ఈ ధార్మిక భవన్‌లోకి తాత్కాలికంగా మార్చారు. ఇది ఇష్టం లేని ఓ అధికారి.. లేని వివాదాన్ని సృష్టించినట్టు ఆరోపణలు ఉన్నాయి. ఆయన ప్రోద్బలం మేరకే సమ్మక్క - సారలమ్మ పూజారులు ధార్మిక భవన్ స్థలం తమదని, అందులో నిర్మించిన భవనం తమకే చెందాలన్న కొత్త డిమాండ్‌ను తెరమీదికి తీసుకువచ్చారు. అప్పట్లో కొద్ది రోజులు దీనిపై వివాదాలు నడిచాయి. ఆ తర్వాత ఈ వివాదం సద్దు మణిగింది. వేద పాఠశాలను తాత్కాలికంగా ఇందులో మార్చారు. పాఠశాల ప్రస్తుతం ఇందులోనే నడుస్తోంది. ఇప్పుడు ఉన్నట్టు ఉండి ధార్మిక భవన్ పేరును సమ్మక్క సారలమ్మ ధార్మిక భవన్‌గా మార్చడం మళ్లీ ఈ వివాదాన్ని తెరమీదికి తీసుకువచ్చే కుట్రలో భాగమేననే ఆరోపణలు వినవస్తున్నాయి. ఈ ధార్మిక భవనాన్ని భద్రకాళి దేవాలయం, రామలింగేశ్వరాలయం నిధులతో కట్టారు. ఈ రెండు దేవాలయాల నుంచి రూ.1.50కోట్ల చొప్పున వెచ్చించారు.



ధార్మిక భవన్ పేరును సమ్మక్క సారలమ్మ భవన్‌గా మార్చిన దృశ్యం

సాదాబైనామా సమస్యకు తెర



హనుమకొండ, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): దశాబ్దాలుగా నలుగుతున్న సాదాబైనామా భూముల సమస్యకు ఎట్టకేలకు పరిష్కారం లభించనున్నది. రాష్ట్ర ప్రభుత్వం ధరణి స్థానంలో కొత్తగా భూభారతి-2024ను తీసుకు వస్తుండడంతో రైతుల్లో ఆశలు చిగురిస్తున్నాయి. తెల్ల కాగితాలపై క్రయవిక్రయాల ఒప్పందం రాసుకుని భూములు కొనుగోలు చేసిన రైతుల సమస్యల పరిష్కారానికి మోక్షం లభించనున్నది. నూతన ఆర్వోఆర్ చట్టం ద్వారా కొన్ని సవరణలు చేసి ధరణి స్థానంలో భూభారతిని తీసుకువచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టింది తెలిసిందే. భూభారతి బిల్లులో 2014 జూన్ 2కు ముందు తెల్ల కాగితాలపై కొనుగోలు చేసిన భూములన్నింటినీ క్రమబద్ధీకరించేందుకు ఆర్వోఆర్ చట్టం సవరించారు.

తెలిసో తెలియకో..

తెలిసో తెలియకో తెల్లకాగితంపై ఒప్పందం చేసుకొని (సాదాబైనామా) భూములు కొనుగోలు చేసినవారి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే విషయంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం చర్యలు తీసుకున్నట్టే కనిపించినా.. ఆచరణలో ఎక్కడా కనిపించలేదు. తెల్లకాగితాలపై విక్రయ ఒప్పందాలు రాసుకున్న వ్యవసాయ భూముల క్రమబద్ధీకరణకు ఎడతెగని నిరీక్షణ తప్పడం లేదు. వీటికి భూ హక్కుల చట్టబద్ధత ప్రశ్నార్థకంగా మారింది. 2014 జూన్ 2 కంటే ముందు సాదాబైనామా కింద కొనుగోలు చేసిన భూములకు పట్టా హక్కులు పంపిణీ చేస్తామని గత ప్రభుత్వం ప్రకటించింది. సాదాబైనామా కింద కొనుగోలు చేసిన భూములకు చట్టబద్ధత కోసం 2020 నవంబర్ 10 వరకు గడువు విధించడంతో ఉమ్మడి వరంగల్ జిల్లాలో 1,32,715 మంది దరఖాస్తు చేసుకున్నారు. అత్యధికంగా మహబూబాబాద్ జిల్లాలో 36,850, అత్యల్పంగా హనుమకొండ జిల్లాలో 16,650 నమోదయ్యాయి. 2016లో తొలిసారిగా అవకాశం కల్పించడంతో కొంత మంది రైతులు లబ్ధి పొందారు. ఆ తర్వాత దీనిని అటకెక్కించింది.

దీర్ఘకాలిక సమస్య

సాదాబైనామా దీర్ఘకాలిక సమస్య. సాదాబైనామా భూముల క్రమబద్ధీకరణకు వెల్లువలా వచ్చిన దరఖాస్తులే ఇందుకు ఉదాహరణ. తెలంగాణకే పరిమితమైన ఈ సమస్యను సమైక్యాంధ్ర పాలకులు పట్టించుకోలేదు. నాడు కోనేరు రంగారావు కమిటీ (కేఆర్ఆర్) చేసిన సిఫార్సులనూ విస్మరించారు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిన తర్వాత కూడా అదే పరిస్థితి కొనసాగింది. భూ రికార్డుల యాజమాన్య హక్కుల (ఆర్వోఆర్) చట్టంలో సాదాబైనామాల క్రమబద్ధీకరణకు అవకాశం లేకపోవడంతో 1971 ఆర్వోఆర్ చట్టంలోని క్లాజ్‌లను చేరుస్తూ ఆర్డినెన్స్ జారీ చేయాలని బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్ణయించింది. నూతన రెవెన్యూ చట్టంలో క్రమబద్ధీకరణకు సంబంధించి విధివిధానాలు ఖరారు చేయలేదు. భూ హక్కులు పొందేందుకు వివిధ ఆంక్షలు బాధితులకు శరాఘాతంగా మారాయి.

నాలుగేళ్ల కిందట..

నాలుగేళ్ల కిందట అప్పటి ప్రభుత్వం తొలిసారిగా సాదాబైనామాల క్రమబద్ధీకరణ భాగంగా ఐదెకరాల్లోపు వ్యవసాయ భూములకు ఉచితంగా తహసీల్దార్ కార్యాలయంలో పట్టా మార్పిడి ప్రక్రియ చేపట్టింది. స్టాంపు డ్యూటీ, రిజిస్ట్రేషన్ రుసుములు అప్పట్లో తీసుకోలేదు. ఐదెకరాల కంటే అధిక విస్తీర్ణం ఉన్న భూములకు నిబంధనల మేరకు స్టాంపు డ్యూటీ, రిజిస్ట్రేషన్ రుసుము వసూలు చేశారు. అప్పుడు కొంత మేరకు సాదాబైనామా భూముల క్రమబద్ధీకరణ జరిగింది. అయితే చాలామంది రైతులు అవగాహన లేక, ఇతరత్రా కారణాల వల్ల ఈ అవకాశాన్ని వినియోగించుకోలేక పోయారు. దరఖాస్తులను సరైన విధంగా సమర్పించకపోవడంవల్ల సాంకేతిక కారణాలతో తిరస్కారానికి గురయ్యాయి. రెండేళ్ల కిందట మరోమారు తెల్లకాగితంపై రాసుకున్న భూక్రయవిక్రయాలకు చట్టబద్ధత కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించి దరఖాస్తులు ఆహ్వానించింది. అయితే దరఖాస్తుల పరిశీలన, పరిష్కార ప్రక్రియ అనూహ్యంగా నిలిచిపోవడంతో దరఖాస్తుదారులు అయోమయంలో పడ్డారు. ప్రభుత్వ నుంచి మార్గదర్శకాలు అందలేదని, అందువల్లే దరఖాస్తులను పెండింగ్‌లో పెట్టామని అధికారులు చెప్పుకొచ్చారు.

ఇబ్బందులు

రైతులు తాము సాగు చేస్తున్న భూములు తమవే అయినా దాదాపు 50 నుంచి 60 శాతం మంది ఆ భూములు క్రమబద్ధీకరణ కాకపోవడంతో నానా ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం ఇచ్చే రాయితీలు, బ్యాంకు రుణాలు పొందలేకపోతున్నారు. రైతు బంధు కింద సాయం కూడా అందడంలేదు. ధాన్యం విక్రయం సందర్భంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఏళ్ల కిందట కొనుగోలు చేసిన భూములు ఆన్‌లైన్‌లో సదరు పట్టాదారు పేరిట కొనసాగుతున్నాయి. యాజమాన్య హక్కుల మార్పిడి జరగకపోవడంతో పాత యజమానుల వారసులు ధరణి పోర్టల్‌లోని సమాచారం ఆధారంగా భూములను విక్రయించే ప్రమాదం ఏర్పడింది. ఈ వెసులుబాటుతోనే రికార్డుల్లో పేర్లు మారుతున్నాయని బాధితులు ఆందోళన వెలిబుచ్చుతున్నారు.

చేతివాటం

గడువు ముగిసిన తర్వాత వచ్చిన దరఖాస్తులను కొన్ని ప్రాంతాల్లో రెవెన్యూ అధికారులు మీ సేవ నుంచి డౌన్‌లోడ్ చేసుకొని పరిశీలించారు. అదే అదనుగా విధుల నుంచి తొలగించిన కొందరు అధికారులు రహస్యంగా పరిశీలిస్తున్నారని ఉన్నతాధికారులకు ఫిర్యాదులు రావడంతో సాదాబైనామా క్రమబద్ధీకరణ ప్రక్రియ పూర్తిగా నిలిపివేశారు.

సాదాబైనామా అంటే..

సాదాబైనామా అంటే తెల్లకాగితంపై భూమి కొనుగోలు లేదా రిజిస్టర్ కాని క్రయవిక్రయాలను సాదాబైనామా అంటారు. రిజిస్ట్రేషన్ కాని ఏ భూలావాదేవీ కూడా కేవలం తెల్ల కాగితాల ద్వారా జరిగితే అది సాదాబైనామా కొనుగోలే అవుతుంది. రిజిస్ట్రేషన్ కానీ కొనుగోలుపై ఏదైనా పట్టా పొందాలంటే వాటిని రెగ్యులరైజేషన్ చేయించుకోవడం, లేదా రిజిస్ట్రేషన్ చేయించుకుంటేనే పట్టా వస్తుంది. బాండ్ పేపర్ మీద లేదా స్టాంపు పేపర్ మీద భూమి కొనుగోలు చేసినా లేదా వాటిని నోటరీ చేయించుకున్నా సరే రిజిస్టర్ కాని కొనుగోలు కిందకే వస్తుంది. సులభంగా చెప్పాలంటే భూ అమ్మకాలు తెల్ల కాగితంపై రాసుకునే ఒక ఒప్పంద పత్రమే సాదాబైనామా.

అచేతన అబ్కారీ

- మాదక ద్రవ్యాలపై ఎక్సైజ్ శాఖ నిఘా కరువు
- మద్యం అక్రమ రవాణాపై లేని నియంత్రణ
- పల్లెల్లో గుడుంబా కట్టడిని విస్మరించిన వైనం
- గంజాయి మత్తులో చిత్తవుతున్న యువత
- అరికట్టడంతో ఎక్సైజ్ శాఖ ఉదాసీనత
- కేవలం వైన్స్, బార్ షాపుల పర్యవేక్షణకే పరిమితం

వరంగల్ క్రైం, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): మాదక ద్రవ్యాలను నియంత్రించేందుకు నిత్యం నిఘా పెట్టి అంకితభావంతో పనిచేయాల్సిన అబ్కారీ శాఖ అధికారులు నియంత్రణ విస్మరించినట్లు కనిపిస్తోంది. గంజాయి, డ్రగ్స్, గుడుంబా, అక్రమ మద్యం రవాణాను అడ్డుకట్టవేయాల్సిన ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ శాఖ.. ఆ విధులను గాలికొదిలేసి కేవలం వైన్‌షాపులు, బార్ అండ్ రెస్టారెంట్‌ల పర్యవేక్షణకు పరిమితమైనట్లుగా తెలుస్తోంది. ఆ పర్యవేక్షణ కూడా అంతంత మాత్రంగా ఉంటోందనే విమర్శలున్నాయి. ఎవరైనా బాధితులు మద్యం షాపులపై ఫిర్యాదు చేసినప్పుడే మాత్రమే అడుగు బయటికి వేస్తున్నారని, లేదంటే ఆఫీసులను అంటిపెట్టుకొని ఉంటున్నారని అంటున్నారు. ఇక లేదంటే ఫీల్డ్ పేరిట వ్యక్తిగత పనులపై బయట బిజీగా గడుపుతున్నారని సంబంధిత శాఖలోనే ఈ వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి.

ఉత్సవ విగ్రహాలుగా..

ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ప్రతీ జిల్లాలో ఎక్సైజ్ సూపరింటెండెంట్లు, టాస్క్‌ఫోర్స్ బృందం, పోలీస్‌స్టేషన్‌లు ఉండగా, ఆరు జిల్లాలకు కలిపి మాదక ద్రవ్యాల నియంత్రణకు ప్రత్యేకంగా ఒక డీఎస్పీ, ఇద్దరు సీఐలు, ముగ్గురు ఎస్సైలు, సిబ్బందితో ప్రత్యేకంగా ఎన్‌ఫోర్స్‌మెంట్ పనిచేస్తున్నాయి. అయితే ఈ అధికారులు ఉత్సవ విగ్రహాలుగా ఉంటారే కానీ.. గంజాయి, ఇతర డ్రగ్స్ కట్టడికి ఏం చర్యలు తీసుకోవడం లేదనే ఆరోపణలున్నాయి. ఆంధ్రప్రదేశ్ - ఒరిస్సా సరిహద్దులోని పాడేరు నుంచి వస్తున్న గంజాయి రవాణాను ఉమ్మడి వరంగల్ జిల్లా సరిహద్దులోని నిలువరించాల్సిన ఎక్సైజ్ పోలీసులు.. నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని విమర్శలున్నాయి. దీంతో గంజాయి నగరంలో గల్లీ గల్లీకి విచ్చలవిడిగా విక్రయాలు జరుగుతున్నాయి. కొన్నిచోట్ల పాన్‌షాపుల్లో కిల్లీలాగా చాక్లెట్స్ రూపంలో గంజాయి లభిస్తోంది. వీటిబారిన యువత పడి గంజాయి మత్తులో జీవితాలను చిత్తు చేసుకుంటున్నారు.

అడపా దడపా కేసులు

ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఖిలావరంగల్, కాజీపేట, వరంగల్ రూరల్, వరంగల్ అర్బన్, మహబూబాబాద్, తొర్రూరు, గూడూరు. వర్ధన్నపేట, పరకాల, నర్సంపేట, కాటారం, భూపాలపల్లి, ములుగు, ఏటూరూనాగారం, స్టేషన్‌ఘన్‌పూర్, పాలకుర్తి, జనగామ కలిపి మొత్తం 17 ఎక్సైజ్ పోలీస్ స్టేషన్‌లు ఉన్నాయి. వీటి పరిధిలో ఆడపాదడపా గంజాయిని పట్టుకొని మొక్కుబడిగా కేసులు నమోదు చేసి చేతులు దులుపుకుంటున్నారనే అపవాదు ఎక్సైజ్ సిబ్బందిపై ఉంది. కేవలం ఏ4, బార్‌అండ్ రెస్టారెంట్‌ల తనిఖీలకే ఎక్సైజ్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ శాఖ పరిమితమైపోతోందని ప్రచారంలో ఉంది. రైల్వే మార్గాలు ఉన్న సంబంధిత ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్‌లో సైతం ఎన్‌డీపీఎస్, ఎన్‌డీపీఎల్‌పై దృష్టిసారించకపోవడంతో అక్రమ రవాణా విచ్చలవిడిగా గంజాయి, ఇతర రాష్ట్రాల మద్యం లభ్యమవుతోంది.

పోలీసులే పట్టుకుంటున్నారు..

వరంగల్ పోలీస్ కమిషనరేట్‌తో పాటు మిగతా జిల్లాల్లో పోలీసులు పెద్ద మొత్తంలో గంజాయి, అక్రమంగా విక్రయిస్తున్న మద్యాన్ని పట్టుకుంటున్నారు. పట్టుబడ్డ మద్యాన్ని గంజాయిని సీజ్ చేస్తున్నారు. అయితే మాదక ద్రవ్యాలు, అక్రమ మద్యాన్ని నిషేధించడానికే ప్రత్యేకంగా ఏర్పడ్డ ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ శాఖ.. ఆశించిన స్థాయిలో పనిచేయకుండా కేవలం లైసెన్స్‌డ్ షాపులైన ఏ4, బార్ అండ్ రెస్టారెంట్లలో మొక్కుబడి తనిఖీలకు పరిమితమవుతోందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఒక్క వరంగల్ పోలీస్ కమిషనరేట్ (హనుమకొండ, వరంగల్, జనగామ)పరిధిలోనే లా అండ్ ఆర్డర్ పోలీసులు 1,336 కిలోల గంజాయిని పట్టుకొని, 133 కేసులు నమోదు చేసి, 289 మందిని అరెస్టు చేసి రూ.2,45,87,601 విలువ గల గంజాయిని సీజ్‌చేయగా, ఏర్పాటైన ఏడాది కాలంలోనే తక్కువ సిబ్బందితో ఉన్న వరంగల్ నార్కోటిక్ పోలీసులు ఉమ్మడి జిల్లాలో 70 కేసులు నమోదు చేసి సుమారు రూ.6 కోట్ల గంజాయిని సీజ్ చేశారు. అయితే ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పనిచేసే ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం కేవలం 101 కిలోల గంజాయిని పట్టుకొని 4 కేసులు నమోదు చేయడం ఆశ్చర్యానికి గురి చేస్తోంది. జిల్లాల వారీగా ఉన్న ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్‌లలో సైతం అదే విధంగా ఉంది. ఎన్‌డీపీఎల్ (సుంకం చెల్లించని) మద్యం విషయంలో అయితే ఎక్సైజ్ పోలీసులు పూర్తిగా విఫలమైనట్లుగా అర్థమైపోతోంది. ఈ ఏడాదిలో ఎన్‌డీపీఎల్ మద్యం విషయంలో ఒక కేసు నమోదు చేసి 30 లీటర్ల మద్యాన్ని వరంగల్ రైల్వేస్టేషన్‌లో స్వాధీనం చేసుకున్నామని ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి వెల్లడించగా, అలాంటిదేమీ లేదు.. పట్టుకుంటే తమకు సమాచారం ఇవ్వాల్సిందేనని హనుమకొండ జిల్లా ఎక్సైజ్ పోలీసులు అంటున్నారు. రెండు శాఖల మధ్య ఎలాంటి పొంతనలేకుండా ఉండటంతో అసలు ఎన్‌డీపీఎల్ మద్యం పట్టుకున్నారా..? లేదా..? పట్టుకుంటే మద్యం ఏమైనట్లు అనే విమర్శలు ఎదురవుతున్నాయి. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే అక్రమ మద్యంతో పాటు ఆర్మీ, నేవీ మద్యాన్ని గ్రేటర్‌లో విచ్చలవిడిగా విక్రయిస్తుండగా, అబ్కారీ అధికారులు నిఘా పెట్టడం విస్మరించారు.



విచ్చలవిడిగా గంజాయి అమ్మకాలు

గ్రేటర్‌తో పాటు ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా విచ్చలవిడిగా గంజాయి రవాణా చేస్తూ, సేవిస్తూ లా అండ్ ఆర్డర్ పోలీసులకు వందల సంఖ్యలో పట్టుబడుతున్నారు. కానీ ఎక్సైజ్ పోలీసుల మాత్రం తనిఖీల జోలికి వెళ్లకుండా మౌనంగా ఉండిపోతున్నారు. నగరంలో గంజాయి సేవించేందుకు ప్రత్యేకంగా అద్దెరూమ్‌లు తీసుకొని అర్ధరాత్రి 1గంట తర్వాత యువత ఇంటికి వెళ్తున్నట్లుగా తెలుస్తోంది. ఇటీవల ఏకంగా ఇంట్లో గంజాయి మొక్కలను పెంచుతూ కమిషనరేట్ యాంటీ డ్రగ్స్ పోలీసులకు పట్టుపడటం కలకలం రేపింది. గతంలో గంజాయి బానిసలుగా మారిన యువత, వారి తల్లిదండ్రులతో కమిషనరేట్ పోలీసుల సమావేశం ఏర్పాటు చేయగా, వైద్యులు, ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలు గంజాయికి వ్యసనంగా మారిన ఘటనలు చూశాం. ఇంత తతంగం జరుగుతున్నప్పటికీ కట్టడికి మొదటి బాధ్యులైన ఎక్సైజ్ పోలీసులు ప్రేక్షకపాత్ర వహించడంపై పలు అనుమానాలకు దారి తీస్తోంది. ఉమ్మడి జిల్లాల్లో గుడుంబా విక్రయాలు, బెల్లం రవాణా పూర్తిగా తగ్గిపోయిందని చెబుతున్న ఎక్సైజ్ పోలీసులు.. తాజాగా కమిషనరేట్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు నెక్కొండ రైల్వేస్టేషన్‌లో రూ. 1,82,000 విలువ చేసే బెల్లం, పటికను స్వాధీనం చేసుకోవడంపై ఏం సమాధానం చెబుతారని పలువురు ప్రశ్నిస్తున్నారు. కాగా, ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్‌ల పరిధిలో గంజాయి నివారణ కోసం ఎలాంటి ముందస్తు చర్యలు చేపట్టడం లేదని స్పష్టంగా తెలుస్తోంది.


ద్వితీయ బహుమతిని సింధూజకు రూ. 4వేల నగదు, మెమొంటోను అందజేస్తున్న మునిసిపల్ చైర్మన్ రాంమోహన్‌రెడ్డి, సెవెన్‌హిల్స్ కాలనీ ప్రధాన కార్యదర్శి బందారు వెంకటరమణ-శ్రీలత దంపతులు


మహబూబాబాద్‌లో తృతీయ బహుమతిని బ్రాహ్మణపల్లి సువర్ణకు రూ. 3వేల నగదు, మెమొంటోను అందజేస్తున్న పాల్వాయి, సెవెన్ హిల్స్‌కాలనీ కోశాధికారి ఉప్పల శ్రీనివాస్-పద్మ దంపతులు


మహబూబాబాద్‌లో న్యాయనిర్ణేతలు గీత, ఉమ, భవానీలకు మెమొంటోలు అందజేస్తున్న మునిసిపల్ చైర్మన్ పాల్వాయి రాంమోహన్‌రెడ్డి


మానుకోటలో ముగ్గులను పరిశీలిస్తున్న చైర్మన్ పాల్వాయి రాంమోహన్‌రెడ్డి


నాలుగు నుంచి 8 స్థానాల వరకు కన్సోలేషన్ బహుమతులు అందజేస్తున్న రాంమోహన్‌రెడ్డి, కొదుమూరి శ్రీనివాస్-సుధా దంపతులు


ముగ్గులు వేసిన మహిళలకు కన్సోలేషన్ బహుమతులను అందజేస్తున్న పాల్వాయి రాంమోహన్‌రెడ్డి, నాళ్ల ఓంప్రకాష్-నీరజ దంపతులు

సంస్కృతిని కాపాడుతున్న 'ఆంధ్రజ్యోతి ఏబీఎన్'

● నిలిగొండ అపర్ణ, ప్రథమ విజేత

ప్రతీ ఏటా సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలో ముగ్గుల పోటీలను నిర్వహిస్తూ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుతూ 'ఆంధ్రజ్యోతి ఏబీఎన్' భావితరాలకు అందిస్తోంది. ముందుగానే పండుగ సందడిని పోటీల ద్వారా ప్రజలకు అందజేస్తోంది. ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్న 'ఆంధ్రజ్యోతి ఏబీఎన్'కు ప్రత్యేక ధన్యవాదాలు.

మహిళల్లో దాగిఉన్న ప్రతిభను వెలికితీస్తోంది..

● అస్రామ్ సింధుజ, ద్వితీయ విజేత

మహిళలలో దాగి ఉన్న నైపుణ్యాన్ని 'ఆంధ్రజ్యోతి ఏబీఎన్' ముగ్గుల పోటీలు ఎంతగానో దోహదపడుతున్నాయి. సమాజంలో నెలకొన్న మూఢనమ్మకాల నిర్మూలనకు 'ఆంధ్రజ్యోతి ఏబీఎన్' కృషి చేస్తోంది. అనేక కథనాలతో సమాజానికి మేలుకొలుపుతున్న 'ఆంధ్రజ్యోతి ఏబీఎన్'కి ప్రత్యేక ధన్యవాదాలు. ఏటా ఇలాంటి పోటీలు నిర్వహించడం అభినందనీయం.

పోటీతత్వం పెరుగుతుంది..

● బ్రాహ్మణపల్లి సువర్ణ, తృతీయ విజేత

ప్రతీ సంవత్సరం 'ఆంధ్రజ్యోతి ఏబీఎన్' నిర్వహిస్తున్న ముత్యాల ముగ్గుల పోటీలతో మహిళల్లో పోటీతత్వం పెరుగుతోంది. ఈ పోటీల వల్ల గ్రామీణంలో అంతరించిపోతున్న సంస్కృతి, సంప్రదాయాలను 'ఆంధ్రజ్యోతి ఏబీఎన్' కాపాడుతోంది. భవిష్యత్తులో 'ఆంధ్రజ్యోతి ఏబీఎన్' మహిళా చైతన్యం కోసం అనేక కార్యక్రమాలు నిర్వహించాలని ఆకాంక్షిస్తున్నాం. ఆంధ్రజ్యోతికి అభినందనలు.


బంజారా గోత్రాల క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న డాక్టర్ రామచంద్రునాయక్, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్‌రెడ్డి, కేఆర్ నాగరాజు

బంజారా సంస్కృతిని భావితరాలకు అందించాలి

● ప్రభుత్వ విప్ రామచంద్రునాయక్ ● బంజారా గోత్రాల క్యాలెండర్ ఆవిష్కరణ

వడ్డెపల్లి, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): బంజారా సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించాలని ప్రభుత్వవిప్ జాటోత్ రామచంద్రునాయక్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర బంజారా వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన బంజారా గోత్రాల క్యాలెండర్‌ను హనుమకొండ వడ్డెపల్లి - ఉనికిచర్ల రోడ్డులోని ప్రైవేటు సమావేశమందిరంలో ఆవిష్కరించారు. తొలుత బంజారాల ఆరాధ్య దైవం హతిరాం బాబా సేవాలాల్ మహరాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన గావించారు. అనంతరం అసోసియేషన్ అధ్యక్షుడు వీరన్న నాయక్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో డాక్టర్ రామచంద్రునాయక్ మాట్లాడుతూ.. బంజారా భాషను 8వ షెడ్యూల్‌లో చేర్చేందు కోసం తాను సీఎం రేవంత్‌రెడ్డితో చర్చిస్తానని అన్నారు.

వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. దేశంలో ఉన్న గిరిజనులను ఒకేతాటిపైకి తీసుకొచ్చి, వారి అభ్యున్నతికి కృషి చేసిన మహనీయుడు సేవాలాల్ మహరాజ్ అని కొనియాడారు. వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ.. హతిరాం సేవాలాల్ చూపిన మార్గం ప్రతీ ఒక్కరికీ ఆదర్శనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ అజ్మీరా సీతారాం నాయక్, మాజీ ఎమ్మెల్యే శంకర్‌నాయక్, మాజీ జడ్పీటీసీ గుగులోత్ వీరమ్మ గోపీసింగ్, అడిషనల్ ఎస్పీ నరేష్‌నాయక్, ఏసీపీలు నందిరాం నాయక్, పెద్దన్న కుమార్, డిప్యూటీ డ్రగ్ కంట్రోల్ ఆఫ్ ఇండియా డైరెక్టర్ రాంకిషన్ నాయక్, ఎస్పీడీసీఎల్ డైరెక్టర్ సదర్‌లాల్ నాయక్, బంజారా వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు అర్పిత లక్ష్మణ్‌నాయక్, బానోత్ వెంకన్న నాయక్, తెలంగాణ శ్రీనివాస్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

'కాంగ్రెస్ అండగా నిలుస్తుంది'

గూడూరు, జనవరి 5 (ఆంధ్రజ్యోతి) : బ్రాహ్మణపల్లిలో ఇటీవల కాలంలో గుండెపోటుతో మృతి చెందిన అలువాల రాంబాబు కుమార్తె కృప పేరిట రూ.25 వేలు ఫిక్స్‌డ్ డిపాజిట్ బాండ్‌ను కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆదివారం అందించారు. అదే గ్రామానికి చెందిన బొడ్డు లింగయ్య ఇటీవల కాలంలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా, ఆయన కుటుంబానికి రూ.5 వేలతో పాటు క్వింటా బియ్యం అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్రనేత బుడిగే సతీష్‌గౌడ్ మాట్లాడుతూ బాధితకుటుంబాలకు కాంగ్రెస్ అండగా నిలుస్తుందన్నారు. కృప పైచదువులకు ఆర్థిక సాయం అందిస్తామన్నారు. మాజీ సర్పంచ్ పూనెం యాకయ్య, బొల్లి సారయ్య, మేరుగు మధు, జున్నూరు వెంకన్న, బత్తుల రామన్న, భూపతి శ్రీనివాస్, మేరెడ్డి సుమన్, కీర్యా, యాకాచారి, కుమారస్వామి, శ్రీనివాస్, వీరన్న, శ్రీను, మహ్మద్ ఆలీ, హరికృష్ణ, రమేష్, ఉపేందర్, నరేష్, రఫీ, శ్రీనివాస్, ప్రశాంత్ పాల్గొన్నారు.

'మహాధర్నాను జయప్రదం చేయండి'


మాట్లాడుతున్న సీపీఎం మునిసిపల్ ఫ్లోర్‌లీడర్ సూర్నపు సోమయ్య

మహబూబాబాద్ టౌన్, జనవరి 5 (ఆంధ్రజ్యోతి) : స్థానిక సమస్యలను పరిష్కరించాలని డిమాండ్‌తో మహబూబాబాద్ మునిసిపల్ ఆఫీసు ఎదుట ఈనెల 7 జరుపతలపెట్టిన మహాధర్నాను జయప్రదం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్, మునిసిపల్ ఫ్లోర్‌లీడర్ సూర్నపు సోమయ్య పిలుపునిచ్చారు. మహబూబాబాద్ పట్టణంలో ఆదివారం నిర్వహించిన సీపీఎం ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజాసమస్యల పరిష్కారంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని విమర్శించారు. ఎన్నికల సమయంలో ప్రజల కిచ్చిన వాగ్దానాలను పాలకులు అమలు చేయాలని డిమాండ్ చేశారు. దేశంలో జమిలీ ఎన్నికలతో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కొత్తనాటకానికి తెరలేపుతున్నారని మండిపడ్డారు. మహబూబాబాద్ మునిసిపల్ 36 వార్డుల పరిధిల్లో డిసెంబరు 8 నుంచి 20 వరకు సీపీఎం ఆధ్వర్యంలో ఇంటింటి సర్వే చేపట్టడంతో అనేక సమస్యలు వెలుగుతోకి వచ్చాయన్నారు. మునిసిపల్ అభివృద్ధికి రూ.500 కోట్లు కేటాయించాలన్నారు. పట్టణ కార్యదర్శి బానోత్ సీతారాంనాయక్, అన్వేష్, ఉమారాణి, అనూష, గోపిచంద్, శ్రావణి, నీలా, బేబీ పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి


నర్సింహ (ఫైల్)

ఇనుగుర్తి, జనవరి 5 (ఆంధ్రజ్యోతి) : కోమటిపల్లి పాతతండాలో గడ్డి నివారణ మందుతాగి, చికిత్సపొందుతూ ఇస్లావత్ నర్సింహ (57) మృతి చెందినట్లు కేసముద్రం ఎస్‌ఐ మురళీధర్‌రాజ్ ఆదివారం తెలిపారు. నర్సింహ కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న క్రమంలో ఈనెల 3న చేను వద్ద గడ్డి నివారణ మందు తాగినట్లు ఎస్‌ఐ తెలిపారు. అదే రోజున మహబూబాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించి, చికిత్స చేయిస్తుండగా మధ్యాహ్నం మృతి చెందినట్లు ఎస్‌ఐ తెలిపారు. అనారోగ్య కారణాలతో తన భర్త ఆత్మహత్య చేసుకున్నట్లు మృతుడి భార్య బుజ్జి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ వివరించారు. మృతుడికి భార్య, కుమారుడు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

ప్రభుత్వం కమిషన్‌ను ఏర్పాటు చేయాలి

● ఉద్యమకారుల ఆకాంక్షల వేదిక రాష్ట్ర చైర్మన్ కుమారస్వామి


కేసముద్రంలో సమావేశమైన ఉద్యమకారులు

కేసముద్రం, జనవరి 5 (ఆంధ్రజ్యోతి) : తెలంగాణ ఉద్యమకారుల సమస్యల పరిష్కారం, సంక్షేమం కోసం ప్రభుత్వం కమిషన్‌ను ఏర్పాటు చేయాలని ఉద్యమకారుల ఆకాంక్షల వేదిక రాష్ట్ర చైర్మన్ గోధుమల కుమారస్వామి కోరారు. కేసముద్రం మార్కెట్ ఆవరణలో ఆదివారం ఉద్యమకారుల రౌండ్ టేబుల్ సమావేశం మండల ఫోరం అధ్యక్షుడు చాగంటి కిషన్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా కుమారస్వామి మాట్లాడుతూ కమిషన్‌ను ఏర్పాటుతో ఉద్యమకారులకు న్యాయం చేయాలని కోరారు. సమావేశంలో ఆకాంక్షల వేదిక కన్వీనర్ సోమ రాంమూర్తి, భారత్ బజావో జాతీయ కమిటీ సభ్యుడు జైసింగ్‌రాథోడ్, టీపీసీసీ సభ్యుడు గుగులోత్ దస్రూనాయక్, సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు గడ్డం సదానందం, చిట్యాల వీరన్న, మాజీ సర్పంచ్ భట్టు శ్రీనివాస్, శ్రీరామోజు మహేశ్వరాచారి, మాంకాల కట్టమల్లు, షేక్ ఖాదర్, దండు శ్రీనివాస్ పాల్గొన్నారు

సంక్షిప్త వార్తలు

ముస్లిం మైనారిటీ మండల నూతన కార్యవర్గం

నర్సింహులపేట,జనవరి 5 (ఆంధ్రజ్యోతి) : ముస్లిం మైనారిటీ నర్సింహులపేట మండల నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఎమ్డీ మహబూబ్‌ఖాన్ (రామన్నగూడెం), ప్రధాన కార్యదర్శిగా ఎమ్డీ.అన్వర్ (నర్సింహులపేట), ఉపాధ్యక్షుడిగా ఎమ్డీ.అమీర్‌పాష (కొమ్ముల వంచ), కార్యదర్శులుగా ఎస్కే.అఫ్జల్ (పడమటి గూడెం), ఎమ్డీ.ఖాదర్ (పడమటి గూడెం) లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం అనంతరం వారు మాట్లాడుతూ సంఘం బలోపేతంతో పాటు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. సంఘం పెద్దలు జాహేర్, మైనోద్దిన్, అంజద్, సలీం, నయీం పాష, మున్వర్, మస్తాన్, జాఫర్ ఉన్నారు.

విద్యుత్ సమస్యల పరిష్కారానికి కృషి : ఏఈ

పెద్దవంగర, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో నెలకొన్న విద్యుత్ సమస్యలను సత్వరమే పరిష్కరిస్తామని ఏఈ రమేష్ బాబు అన్నారు. టీఎస్ఎస్పీడీసీఎల్ సీఎండీ ఆదేశాల మేరకు బొమ్మకల్‌లో ఆదివారం విద్యుత్ అధికారులు పొలంబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలకు అవసరమైన స్తంభాలు, విద్యుత్ వైర్లు, ట్రాన్స్‌ఫార్మర్‌లు అందిస్తామన్నారు. విద్యుత్ అంతరాయంలేకుండా చూడాలని సిబ్బందిని కోరారు. విద్యుత్ వాడకంలో పొదుపు పాటించాలన్నారు. విద్యుత్ వైర్లు, ట్రాన్స్‌ఫార్మర్‌ల వద్ద రైతులు అప్రమత్తంగా ఉండి, ఇబ్బందులు ఉన్నట్లయితే స్థానిక విద్యుత్ అధికారులను తెలియజేయాలని కోరారు. ప్రభుత్వం అందిస్తున్న గృహజ్యోతి పథకాన్ని వినియోగించుకోవాన్నారు. జేఎల్ఎంలు, సిబ్బంది పాల్గొన్నారు.

నేడు దంతాలపల్లికి ప్రభుత్వ విప్ రాక

దంతాలపల్లి, జనవరి 5 (ఆంధ్రజ్యోతి) : డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ రాంచంద్రునాయక్ సోమవారం మండల కేంద్రానికి రానున్నారు. ఈ సందర్భంగా తహసీల్దార్ రాజేశ్వర్ మాట్లాడుతూ పలువురి లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులను రైతు వేదికలో పంపిణీ చేస్తారన్నారు. రైతు భరోసాపై రైతులకు అవగాహన కల్పిస్తారన్నారు.

శబరిమలకు తరలిన అయ్యప్పస్వాములు

మహబూబాబాద్ టౌన్, జనవరి 5 (ఆంధ్రజ్యోతి) : మానుకోట నుంచి అయ్యప్పస్వాములు ఇరుముడి ధరించి, శబరిమలకు తరలిపోయారు. అయ్యప్పస్వామి మాలాధారణ గావించి స్వాములు 41 రోజులు పాటు దీక్ష చేపట్టారు. స్థానిక అయ్యప్పస్వామి దేవాలయంలో ఆదివారం ఇరుముడి ధరించిన స్వాములు శబరిమలకు తరలిపోయారు. తరలిన వారిలో స్వాములు నాళ్ల లక్ష్మీనర్సింహారావు, భీముడు, నాగమల్ల సురేష్, శ్రీధర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, దసురు, హరికృష్ణ, భాష, నరేందర్ ఉన్నారు.

పనిచేసిన ఉద్యోగులు ఎప్పటికీ గుర్తుంటారు : డీఈ

కురవి, జనవరి 5 (ఆంధ్రజ్యోతి) : విధి నిర్వహణలో బాధ్యతగా వ్యవహరించి పేదలకు, బాధితులకు సహకరించిన ఉద్యోగులు ఆ ప్రాంత ప్రజలకు ఎప్పటికీ గుర్తుండిపోతారని విద్యుత్‌శాఖ డీఈ విజయ్ అన్నారు. వాజేడు మండల తహసీల్దార్‌గా పనిచేసి పదవీ విరమణ పొందిన కురవి వాసి అయిన వీరభద్రప్రసాద్‌ను ఆదివారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా విజయ్ మాట్లాడుతూ.. వీరభద్ర ప్రసాద్ రెవెన్యూశాఖలో చిరు ఉద్యోగి నుంచి తహసీల్దార్ స్థాయికి ఎదగడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో నూతంకి నర్సింహారావు, బండిరవీందర్, అవిరె మోహన్‌రావు, బీవీబీ ప్రసాద్, ఆమెడ నాగయ్య, బేతమల్ల అశోక్, మిర్యాల శ్రీనివాస్, ఎస్‌డి.ఖాజా, మిర్యాల లక్ష్మయ్య, సహదేవ్ పాల్గొన్నారు.

అక్రమ వెంచర్‌లో హద్దురాళ్లు తొలగింపు

● 'ఆంధ్రజ్యోతి' ఎఫెక్ట్

తొర్రూరు రూరల్, జనవరి 5 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని నాంచారిమడూరు గ్రామ సమీపంలో రియల్ ఎస్టేట్ వ్యాపారులు అక్రమంగా చేస్తున్న వెంచర్‌పై అధికారులు ఎట్టకేలకు కొరడా ఝుళిపించారు. గతనెల 29న 'గ్రామాల్లో యథేచ్ఛగా రియల్ ఎస్టేట్ దందా' అనే శీర్షికన 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. ఈ మేరకు అక్రమ వెంచర్‌లో ఏర్పాటు చేసిన హద్దురాళ్లను తొలగించారు. ఆదివారం పంచాయతీ కార్యదర్శి సతీష్ మాట్లాడుతూ అనుమతి లేని ప్లాట్లు ప్రజలు కొనుగోలు చేయవద్దని సూచించారు. అనుమతి లేకుండా కొంటే నష్టపోతారన్నారు. అక్రమ వెంచర్‌లు ఏర్పాటు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

పీజీ హెచ్‌ఎం సంఘం అధ్యక్షుడిగా పులుసం శ్రీనివాస్



కొత్తగూడ, జనవరి 5 (ఆంధ్రజ్యోతి) : గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ, ఉన్నత పాఠశాలల ప్యానెల్ గ్రేడ్ ప్రధానోపాధ్యాయుల (పీజీహెచ్‌ఎం) సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడిగా కొత్తగూడ మండలం సాధిరెడ్డిపల్లికి చెందిన పులుసం శ్రీనివాస్ ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా గాంగునాయక్, గౌరవ అధ్యక్షుడిగా మడే నాగేశ్వరరావు, సంయుక్త కార్యదర్శులుగా రేవతి, రాములు, కోశాధికారిగా వేణుగోపాల్, ముఖ్య సలహాదారులుగా చేరాలు, కార్యవర్గ సభ్యులుగా రవీందర్‌రెడ్డి, సాయిబాబా, సారయ్య, రాజరత్నం ఎన్నికయ్యారు. ఎన్నికల పరిశీలకులుగా ఈసం సురేందర్‌రావు, నాగేశ్వరరావు సారయ్య పాల్గొన్నారని అధ్యక్షుడు పులుసం శ్రీనివాస్ తెలిపారు.

విద్యార్థులు లక్ష్యాలను ఎంచుకుని చదువుకోవాలి

● పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి


మాట్లాడుతున్న యశస్వినిరెడ్డి

తొర్రూరు, జనవరి5 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల ఆశయాలకు అనుగుణంగా లక్ష్యాలను ఎంచుకొని చదువుకుంటే ఉన్నతస్థాయిలో నిలబడవచ్చని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి అన్నారు. శనివారం రాత్రి తొర్రూరులోని లిటిల్ ఫ్లవర్ పాఠశాల 25 ఏళ్ల పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహించిన సిల్వర్ జూబ్లీ వేడుకలకు ఆమె ముఖ్యఅతిథిగా హాజరై ఆమె మాట్లాడారు. పాఠశాల తన 25 ఏండ్ల ప్రయాణంలో ఎంతో మంది విద్యార్థులను ప్రతిభావంతులుగా తీర్చిదిద్దడం అభినందనీయమని అన్నారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, సినీ కళాకారుల ప్రదర్శనలు పలువురిని ఆకట్టుకున్నాయి. వారిని శాలువా మెమెంటోలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్‌రెడ్డి, ఆర్డీవో గణేష్, డీఎస్పీ కృష్ణకిషోర్, పీఏసీఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్, మునిసిపల్ చైర్మన్ రాంచంద్రయ్య, వైస్‌చైర్మన్ సురేందర్ రెడ్డి, జబర్దస్త్ కళాకారుడు జీవన్, సినీ దర్శకుడు గట్టు నవీన్, సినీ నటుడు కె.వి.ప్రసాద్, ట్రస్మా రాష్ట్ర నాయకుడు రమేష్‌రావు, డీఈవో రవీందర్‌రెడ్డి, ఎంఈవో బుచ్చయ్య, పాఠశాల కరస్పాండెంట్ హనుమాండ్ల దేవేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చెరువులో పడి వృద్ధురాలు మృతి


కోమటి(ఫైల్)

మహబూబాబాద్ రూరల్, జనవరి 5 (ఆంధ్రజ్యోతి) : ప్రమాదవశాత్తు చెరువులో పడి వృద్ధురాలు మృతి చెందిన సంఘటన మహబూబాబాద్ జిల్లా కేంద్రం పరిధిలోని శనిగపురం శివారు వీరారంతండాలో ఆదివారం చోటు చేసుకుంది. మహబూబాబాద్ రూరల్ ఎస్సై దీపికరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం. వీరారంతండాకు చెందిన భూక్య కోమటి సమీపంలోని రామసముద్రం చెరువుగట్టుపై ఉన్న మోదుగుచెట్టుకు ఆకులు కోస్తున్న క్రమంలోప్రమాదవశాత్తు కాలుజారి చెరువులో పడింది. దీంతో చెరువలో ఆమె మునిగిపోతుండగా చెరువుగట్టుపై వెళ్తున్న చందులాల్ ఆమెను రక్షించే ప్రయత్నంచేశాడు. అయినప్పటికి అప్పటికే కోమటి చెరువులో మునిగి మృతి చెందింది. మృతురాలు కోమటికి కుమారుడు, కుమార్తె ఉన్నారు. కుమారుడు కిషన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

40 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం స్వాధీనం

దంతాలపల్లి, జనవరి 5 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని కుమ్మరికుంట్ల స్టేజీ వద్ద ఆదివారం పోలీసుల వాహనాల తనిఖీల్లో భాగంగా 40 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై రాజు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుమ్మరికుంట్ల వైపు నుంచి సూర్యాపేటకు టీఎస్ 05 యూఎఫ్ 8931 బొలెరో వాహనంలో తరలిస్తున్న 40 క్వింటాళ్ల ప్రజా పంపిణీ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నామన్నారు. ఈ స్వాధీనం చేసుకున్న బియ్యాన్ని రెవెన్యూ అధికారులకు అప్పగిస్తామన్నారు. ఈ సందర్భంగా వాహనాన్ని సీజ్‌చేసి సూర్యాపేట జిల్లా ఆత్మకూరు మండలానికి చెందిన డ్రైవర్ బానోతు రమేష్‌పై కేసు నమోదు చేశామని ఎస్సై రాజు వివరించారు.

'డిమాండ్స్ డేను విజయవంతం చేయండి'

గంగారం, జనవరి 5 : దేశవ్యాప్తంగా రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఈనెల 9న జరిగే డిమాండ్స్ డేను విజయవంతం చేయాలని అఖిల భారత యునైటెడ్ రైతు సంఘం (ఏఐయుకేఎస్) జిల్లా అధ్యక్షుడు పూనెం ప్రభాకర్ పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆదివారం గంగారం మండలం కొడిశెలమిట్ట గ్రామంలో పోస్టర్లు ఆవిష్కరించిన అనంతరం ఏర్పాటైన సమావేశంలో మాట్లాడారు. కేంద్రప్రభుత్వం రైతులకు గిట్టుబాటు ధర చెల్లించడంలో విఫలమైందన్నారు. 2006 అటవీహక్కుల చట్టం ప్రకారం పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని అన్నారు. అటవీ ఉత్పత్తుల సంపదలపై సామ్రాజ్యవాదుల ఆధిపత్యం వలన ఏజెన్సీలో ఆదివాసీల మనుగడ ప్రశ్నార్థకంగా మారిందన్నారు. ఈక బిక్షం, జోగ రాములు, కుర్సం రంగయ్య, పులుసం నాగేశ్వరావు, పూనెం అశోక్, కుర్సం సురేష్ పాల్గొన్నారు.

'50 ఫీట్లకే రోడ్డును వెడల్పు చేయాలి'

కేసముద్రం, జనవరి 5 (ఆంధ్రజ్యోతి) : కేసముద్రం అంబేద్కర్ సెంటర్ నుంచి విలేజి దర్గా వరకు రోడ్డు విస్తరణను 50 ఫీట్లతో చేపట్టాలని రోడ్డు వెడల్పులో ఇళ్లు, దుకాణాలు కోల్పోయే బాధితులు ప్రభుత్వాన్ని కోరారు. కేసముద్రం విలేజి దర్గా సమీపంలో ఆదివారం వారు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు బాధితులు మాట్లాడుతూ ఇటీవలె 80 ఫీట్ల వెడల్పుతో రోడ్డు విస్తరిస్తూ మార్కింగ్ చేసి వెళ్లారని తెలిపారు. దీనివల్ల చాలామంది ఇళ్లు, దుకాణాలు పూర్తిగా తొలగిపోయి నిలువ నీడ, ఉపాధి లేకుండా కోల్పోతామని ఆవేదన వ్యక్తం చేశారు. మహబూబాబాద్‌లోనే 50 ఫీట్ల రోడ్డు ఉందని, అంతకంటే వాహనాలరాకపోకలు ఇక్కడ ఉండదని తెలిపారు. ఇక్కడ కూడా 50 ఫీట్లతో విస్తరిస్తే చాలామంది ఇళ్లు, దుకాణాలు ఉంటూ అందరికీ బాగుంటుందని తెలిపారు. ఈ దశగా ప్రభుత్వం చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని కోరారు. వెన్ను ఎల్లయ్య, జంపాల రమేష్, బ్రాహ్మణపల్లి రవి, మాద రమేష్, పాము వేణు, మేడి వెంకన్న, జావెద్, బానోత్ మాన్‌సింగ్, కీర్తి కొమురయ్య, ఎండీ.రఫీ, దాసరి భిక్షపతి, జివ్వాజి ధనమ్మ పాల్గొన్నారు.

ఘనంగా గోదాదేవి రంగనాయకుల స్వామి కల్యాణం

డోర్నకల్, జనవరి 5 (ఆంధ్రజ్యోతి) : మునిసిపల్ కేంద్రంలోని బాలాజీ మందిరంలో ధనుర్మాస ఆరంభాన్ని పురస్కరించుకుని ఆదివారం శ్రీగోదాదేవి రంగనాయకుల స్వామి కల్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. స్థానిక మహేశ్వరి సమాజ్ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. డోర్నకల్ ప్రధాన వీధులగుండా కల్యాణానికి ముందు గోదాదేవి రంగనాయకుల స్వామి విగ్రహాలను బాజభజంత్రీల నడుమ ఊరేగించారు. అనంతరం బాలాజీ మందిరంలో కల్యాణం జరిపించారు. ఈ కార్యక్రమానికి రాజస్థానీ మహేశ్వరి సమాజ్‌తో పాటు స్థానిక భక్తులు హాజరయ్యారు. మహేశ్వరి సమాజ్ పెద్దలు ప్రహ్లాద్‌లడ్డా, ముల్చేంద్‌మాల్పాని, పండరీనాథ్ లడ్డా, దామోదర్‌దాస్ ఖలానీ, సత్యనారాయణలడ్డా, గోవిందుమాల్పానీ, లఖన్‌వ్యాస్, గోపాల్‌వర్మ, గోవిందు లోయ, ద్వారకదాస్ లడ్డా, నారాయణఅటల్, సంజయ్‌వర్మ, యశోదర్‌జైన్, విజయ్‌కుమార్ బట్టడ్ పాల్గొన్నారు.


శ్రీగోదాదేవి రంగనాయకులస్వామి ఉత్సవ విగ్రహాలను ఊరేగిస్తున్న మహిళలు


సేల్స్ రంగంలో రాణించాలనుకుంటున్నారా?
అయితే ఆంధ్రజ్యోతి మీకు మంచి అవకాశం కల్పిస్తోంది మీరు చేయవలసినదల్లా ఆంధ్రజ్యోతి దినపత్రికకు చందాదారులను చేర్పించటమే
ఆసక్తి ఉత్సాహము గల అభ్యర్థులకు సేల్స్ రంగములో మెళకువలు నేర్పించి తగిన శిక్షణ ఇవ్వబడును.
• బుక్‌చేసిన కాపీ ఒక్కింటికి రూ.200/- ల చొప్పున కమీషన్ ఇవ్వబడును.
• ప్రతి ఒక్కరూ నెలకు సుమారు రూ.20,000/- పైన ఆదాయం
అర్హతలు
1. వయస్సు: 19-30 సంవత్సరాల యువతీ, యువకులకు ఇది ప్రత్యేకం.
2. తెలుగులో అనర్గళంగా మాట్లాడగలగాలి.
3. విద్యార్హత: 10వ తరగతి ఆపైన...
మహబూబాబాద్, డోర్నకల్, గార్ల, ఇల్లందు, తొర్రూరు మరిపెడ బంగ్లా ప్రాంతాలలో పనిచేయుటకు ఆసక్తిగలవారు వెంటనే ఈ క్రింది అడ్రస్‌లో సంప్రదించగలరు.
INTERVIEW Date : 06-01-2025
సమయం : ఉ॥ 10.00 గం॥ల నుండి సా॥ 3.00 గం॥ల వరకు
ఆంధ్రజ్యోతి కార్యాలయం
రామమందిరం ఎదురుగా కొత్తబజార్, మహబూబాబాద్ సెల్ : 9985432327, 9491825628
ఇండస్ట్రియల్ ఏరియా, అభయ వేంకటేశ్వరస్వామి టెంపుల్ రోడ్, ఖానాపురం హవేలి, ఖమ్మం. సెల్ నెంబర్ 9985411350, 9985411340

మీ సేవలో... ఆంధ్రజ్యోతి
అచిరకాలంలోనే అశేష ప్రజాదరణ చూరగొన్న ఆంధ్రజ్యోతికి చందాదారులుగా చేరాలనుకుంటున్నారా! అయితే దిగువ పేర్కొన్న ఫోన్ నెంబర్లలో ఏ నెంబరుకైనా ఫోన్ చేసి చెపితే చాలు మా సిబ్బంది తక్షణం వచ్చి మీకు పత్రిక అందే ఏర్పాటు చేస్తారు. అంతేకాదు, పత్రిక పంపిణీలో మీరు ఏమైనా అసౌకర్యం ఎదుర్కొంటున్న యెడల నిస్సంకోచంగా ఫోన్ చేసి చెప్పవచ్చు. మా సిబ్బంది సదా మీ సేవకు సిద్ధంగా ఉంటారు.
మహబూబాబాద్ (ఏ.సీ.ఓ) : 9985432327
మహబూబాబాద్ (ఎస్.ఆర్) : 9491825628
తొర్రూర్. (ఎస్.ఆర్) : 8500585626
డిప్యూటీ సర్క్యులేషన్ మేనేజర్, ఖమ్మం : 9985411350
బ్రాంచి మేనేజర్, ఖమ్మం: 998511345